UNIVERSAL LIBRARY
OU_206081
UNIVERSAL LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T80·4 V45K   Accession No. T3397

Author (శ్రీమాంతకవి.) వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి

Title కవితా సంస్థానము. 1944.

This book should be returned on or before the date last marked below.

కవితా సంస్థానము

(విమర్శలు)

రచయిత:

వేదాంతకవి

అను

వేదాంతం వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి

ద్వితీయ ముద్రణ

1944

పుస్తకాలకి

మారుతి రామా అండ్ కో.,

బెజవాడ.

అన్ని హక్కులు

గ్రంధకర్తవి

మూల్యం

రు. 2-0-0

సునిశిత విమర్శనా ప్రపంచ

ప్రభాతమునకు

అఖిల విశ్వవాణీ మనోరధ

సారధులైన

సమస్త సాహిత్య సామ్రాట్లు

కవితావస్తువుగుర్తిస్తూ

ఈ గ్రంధాన్ని

శ్రద్ధతో తిరగేయండి.

[illegible] వేదాంతకవి.

శ్రీ మత్పరదేవతాయై నమః.

కింకవీంద్ర ఘటాపంచానన, శతావధాని

శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి గారి

తొలిపలుకు.

కవితాసంస్థానం అనే యీ క్రొత్తరకం కావ్యాన్ని,

కబ్బాన్ని రచించిన

వేదాంతకవి నా శిష్యుఁడు.

ఇతని రచనా ధోరణి చాలా అపూర్వంగా వుంటుంది. ఇతని పుస్తకాలు తెనుఁగుతల్లి, కష్టకాలం, గడుగ్గాయి, కెరటాలు, దండయాత్ర, భగవన్మతభాష్యం, వగయిరాలు ఈ తెలుఁగు దేశంలో చాలా వ్యాప్తి కలిగివున్నై. పద్యాలు వ్రాయడంలో ఇతఁడు పూర్వకవుల మాదిరి గ్రాంథిక భాషలోనే వ్రాస్తాఁడు.

కాని - వచనం వ్రాసేటప్పుడు, వ్యావహారికంగా కలం నడుపుతాఁడు. ఆ నడపడంలో ఏదో ఇదమిత్థం అని నిర్ణయించడానికి వీలులేని శైలిలో నడుస్తుంది. అది చాలా అపురూపంగా వుంటుంది. ప్రతివారూ చదివితీరాలిసిందే:

ఈ కవితాసంస్థాన గ్రంథాన్ని, ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు పాఠ్యగ్రంథంగా ఆమోదించటం చాలా అవసరం. లోగడ వ్యావహారిక భాషా పుస్తకాలు పాఠ్యగ్రంథాలుగా ఆమోదించబడ్డట్టు "నారాయణరావు" లోనైన గ్రంథాలు కనపడుతున్నై.

ఈ కవితాసంస్థాన గ్రంథపఠనవలన విద్యార్థులకు విమర్శనా శక్తి వస్తుందని నాకు తోఁచింది. పెద్ద క్లాసుల్లో వాళ్లకి కేవలం

గ్రాంథికభాషా పుస్తకాలే కాకుండా యీ మాదిరి విమర్శకత్వాన్ని అలవరుస్తున్న పుస్తకాలు పెట్టడం చాలా ముదావహం. ముఖ్యంగా పెద్దతరగతులకి ఇటువంటి విమర్శనా శక్తి పట్టుపడటం కావాలి

ఈ వేదాంతకవి ఇతరులను విమర్శించటంలో చాలా నిర్మొగమాటంగా ప్రవర్తిస్తాడు. ఆరీతి చూస్తే "గురువూనై, దేవూనై" అన్నట్టు పైకైతే తోస్తుంది గాని మిక్కిలి గురుభక్తుఁడు.

ఇతని వంశం పండిత వంశం. ఇతనికి భాషలో ఎంత పాండిత్యం వున్నదీ లేనిదీ తెలుసుకోవాలంటే, ఇతని పద్యకవిత్వం లో దొర్లే దీర్ఘ సమాసాలూ, దుష్కర ప్రాసలూ, తెప్పతై.

ఇతఁడు కవినీ, పండితుణ్ణీ విడదీయాలంటాఁడు. కవికి కల్పనా శక్తి భావనాశక్తి వుంటే చాలును. పాండిత్యం లేక పోయినా సరే, అంటాఁడు. అంటే: ఇతఁడు చేస్తున్న అల్లరిలో అర్థం ఏమిటంటే ప్రజలు కవుల్ని, పండితుల్ని విడదీసి - పిలుస్తున్నట్లు. రసికులూ - విమర్శకులూ - అయినవాళ్లు కవుల్లోవున్న కవిత్వాన్నీ. పండితుల్లో వున్న సాహిత్యాన్నీ విడదీయమంటాఁడు. ఇది ఇప్పటి యువక కవులలో బహుమంది సమ్మతిస్తారు. ఈ అభిప్రాయంకూడా సమంజసమైనదే

"పలుపు రాడుమాట పాటియై ధరఁ జెల్లు"

కనక యీ మాట భావిలోకం ఆదరిస్తుందనే అనుకోవాలి. ఆశురచనలోగూడా వీఁడు ధట్టుఁడు. ఆ రచనలోగూడా దీర్ఘసమాసాలు దొర్లించటం ప్రత్యక్షంగా చూచి నే నాశ్చర్య పడ్డాను.

" తృణీకృత బ్రహ్మ పురందరుఁడు" గా వర్తించటంచూచి కొంద రితన్ని పిచ్చివాడుగా భావిస్తారు. కాని అలా భావించే వారే పిచ్చివాళ్లని నే ననుకొంటాను. ఇతఁడు అడిదం సూరకవిమాదిరి తన జీవితానికి తన కవిత్వం మీఁదే ఆధార పడతాఁడు.

గరిసెల రాశిగాని యొక గంపెడె
రుంగను మన్నెదేశముల్
తిరిగి సమస్త వస్తువులు దెచ్చి
భుజింతును సర్వ కాలముౕ
మురిపెర సత్కవిత్వనిధి సూరక
పేర్మిన కేలఁ గల్గె, కం
చరయును రేగ, మేక మెడచన్నుల
పోలిక రెండు గ్రామముల్.

(అడిదం సూరకవిది)

తత్ - తధాస్తామ్—

ఈ విష్ణుజీ కవితా రసాభిమానులు కొందరు పెద్దగా గౌరవింప వలఁచి ప్రయత్నిస్తూవున్నారు. ఇతఁడేదోఁ, పెద్ద కోర్కెను పెట్టుకొని, అది నెరవేరే వఱకున్నూ, ఆ సన్మానాన్ని పొందేది లేదని అంటూవున్నట్లు కొంతమంది పెద్దలవల్ల వినవచ్చింది. ఆకోరిక స్వరూపం దానియంతట అదే పైకివచ్చినపుడు తెలుస్తుంది. గనక యిక్కడ వివరించేది లేదు. అందాజా ఏమిటో తెలియదు. ఇది స్వార్థం మట్టుకుకాదు,

" నహి కస్తూరి కామోద శ్శపధేన, నివార్యతే. "

ఈ వేదాంతకవికి చిన్ననాడు బాల్యమిత్రులైన వారున్నూ, లోకానికి విద్వద్భక్తు లయినవారున్నూ, కళాప్రపంచానికి పరిచయ మైనవారున్నూ కవులనూ - గాయకులనూ - భగవద్భక్తులనూ - సన్మానించడమందు చాలా కుతూహలమైన వారున్నూ అయిన శ్రీ నూరుద్దీనుసాహేబుగారికి ప్రేమపూర్వకంగా ఈ కవితాసంస్థాన కావ్యాన్ని కృతి యిచ్చినప్పుడు ఆ యీ కృతిభర్త యోగ్యతను, ఇతనివల్లనే కాక నేను మరికొందరివల్లకూడా వినడమే కాకుండా, స్వయంగాకూడా చూచియున్నాను.

నేను ఏదో పనిమీదవచ్చి యీ బెజవాడలోనుండగా రెండు సార్లు నన్ను బలవంతంగా ఆహ్వానించి మహాసభలో, విలువగల శాలువలు - చక్కని వెండిపాత్రలు - ఇచ్చి సత్కరించటం అప్పటి సభ్యులందరూ చూచే వున్నారు.

ఇదే గాక కొన్నిసంవత్సరాలకు పూర్వం జగత్ప్రసిద్ధు లయిన శ్రీ నోరి సుబ్రహ్మణ్య శాస్త్రులవారినీ - గొప్పగా సన్మానించినట్లు విన్నాను ఇటీవల ఈ సంవత్సరమే గాయక సార్వభౌము లైన శ్రీ పారుపల్లి రామకృష్ణయ్యపంతులుగారిని గొప్పగా నూరార్లతో సమ్మానించి నట్లు విన్నాను కనక యీయన చాలా విధములచేత కబీరువంటి వాడని నాకు తోచింది.

అద్దంకి గంగాధరకవి చాలాకాలంక్రిందట "తపతీ సంవరణం" మహమ్మదీయ ప్రభువునకు అంకితం చేసినట్టు తెలుస్తుంది. ఇంకా పొన్నెలగంటి తెలగనార్యుడట్లే 'యయాతి చరిత్రను' మహమ్మ దీయ ప్రభువునకు అంకితం చేసినట్టు తెలుస్తుంది.

మల్లా ఇన్నాళ్ళకు అంతప్రభువులు కాకపోయినా ఈసంపన్న గృహస్థుఁ డయిన నూరుద్దీను సాహేబుగారు ఈ తెలుఁగు పుస్తకాన్ని కృతిపొందడం ముదావహంగా కనబడుతూ ఉంది.

ఇఁక ముందు కలగఁ బోయే హిందూ మహమ్మదీయమైత్రికి ఇది మార్గదర్శికంగా వుండడం చేత యీ తొలిపలుకు వ్రాశాను.

ఇంకోటి : ఈకృతిభర్తకు దేవీ నవరాత్రు లంటేకూడా చాలా ప్రీతి అనిన్నీ యాచించిన యాచకులను వృథాపంపడనిన్నీ విన్నాను. మతవైషమ్యం లేకుండా తనమతంలోనే తా నుండి తనమతస్థులనూ ఇతర మతస్థులనూ, ఇతర మతస్థుల కళలను, సన్మానించే ఈ కృతి భర్తను ఆశీర్వదించటంకన్న ఏం కావాలిసి వుంటుంది? "ప్రియం నః : ప్రియం నః." మంచిపనులు, అనగా భగవతీ స్వరూప మగు విద్యను పెంపొందించే పండితులనూ - కవులనూ - కళారాధకులనూ - నాట్యకళావిశారదులనూ - ఇంకా ఇతర బీదలనూ ఆరాధించే పుణ్య పురుషులను అభినందించడం - ప్రోత్సహించడమేకనక అట్టి పుణ్యంలో భాగస్వాములయ్యే వారికి ఇదొక సూక్ష్మోపాయం.

"కర్తా కారయితా చైవ — — —
చత్వార స్సమ భాగినః."

అంచేత ఈ నూరుద్దీనును నేను మనః పూర్వకంగా అభినందించి నా శిష్యుఁడయిన వేదాంతకవినీ - ఇతనినీ దీవిస్తాను. దేవతలు తథాస్తు అని తోడ్పడుదురు గాక!

ఆశీస్సు

ఇతఁడు మహమ్మదీయుఁడు మదీయుల
శిష్యుల నాదరంబుమైఁ
గృతమతి "నూరుదీను" ధనమిచ్చి బహూకృతులం
బొనర్చి. అ
ర్పితు ననుఁ జేసె నేదామిష పేలున్మలుం రణ
తంపుఁ బాత్ర లం
చితము లౌసంగి: యీతనికిఁ జేకురుగాక
శుభంబు లన్నిటన్.

కం. "నూరుద్దీనుకుఁ," గవితా
పీరుఁడు "వేదాంతకవికి" విపులాయుశ్శ్రీ
గౌరవ సత్పుత్ర ప్రా
గ్వారమ్మలరాకుఁ గాక భగవంతు కృపన్.

మ. కవివేదాంత కులీనుఁ డీతని గుణగ్రామంబు గుర్తించి, క్రొ
చ్చవులూరన్ దన కట్టినట్టి కవితా సంస్థాన మహాకావ్య మా
రవి తారంబుగఁ బేరు నిల్ప ముదమారం బిల్చి, తా నిచ్చెనీ
కవి కీ కావ్యము గొన్న షుయ్యనకు నేఁ గర్పించెదన్ దీవనల్.

చ. పికలకుఁ దావలంబగుచుఁ దెల్వగు దుర్గప్రసాద మిక్కవీ
శ్వరసఖు సత్తమోత్తముని సత్కవిభక్తుఁ బ్రసాదరావు నా
దరమునఁ బ్రోచుఁగాక, సతతంబును గంటికి ఱెప్ప పోల్కి, నీ
యిరువుర సఖ్య మిక్కరణినే యలరారుత మెల్లకాలమున్.

(ఈ S. దుర్గాప్రసాదరావు వేదాంతకవికి ప్రాణసఖుఁడు.)

స్వస్తి.

గవర్నరుపేట.
బెజవాడ.
ది 4-8-44.

చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి.
శతావధాని.
క్షీరసాగరం బిల్డింగ్సు.

మ్రొక్కుబడి

వెయ్యి పడగలు విప్పెడి దయ్యమునకు
క్రోతిమూకతో గొరిగెడి కొంటెదొరకు
మునుపు నేను బాకీపడ్డ మ్రొక్కుబడిని
నేఁడు చెల్లింపుచున్నాను చూడుఁడయ్యా!

★ ★ ★

ఈ దొరబిడ్డ యేకసిని యింత దుమారము
లేపి, పెద్ద వ
స్త్రాదుల పుష్టి కర్గి కవితావని నెట్లు
జయింపఁ గల్గెనో
మోదముతోఁ గనుంగొనెడి ముఖ్యుఁడు
తేలిన వాని నీడలో
నా పవనాల చేను భువనాలకుఁ బంచెద
ఓ గురూత్తమా॥

వేదాంతకవి.

కవితా సంస్థానానికి జే!

తెనుగు పంజా దెబ్బకు లెక్షకు ఒక్క- నోబెల్ ప్రైజన్నా (Noble Prize) గింగిరాల్తిరిగి పడిలేదని కవితా సంస్థానానికే తెలుసు. బహుశా తెనుగు పంజాకు, బెంగాలి, ఫ్రెంచి, జర్మన్, రషియన్, ఇంగ్లీషు వగైరా పంజాలకు వలె తగినంత పసరు లేదేమో. పవరు లేందే పంజా ఎట్లా అవుతుంది? అసలు పంజాలే లేని తెనుగు మృగాల్ని వేటాట్టం వేదాంత కవి హోదాకు ప్రజ్ఞకు భంగమేమో! వేదాంతానికి పంజాలున్న వారి మీదకే దండెత్తితే బాగుంటుందేమో!

తెనాలి,
1 – 11 – 43.

సాహితీ చరణచారణచక్రవర్తి.

శ్రీ వుయ్యూరు జమీందారుగారి ఆశీస్సు

శ్రీ శ్రీ శ్రీ వేదాంతకవిగారికి.

తాము పంపిన కవితాసంస్థాన కరపత్రములు చేరినవి. ప్రతివారము తప్పకుండా పంపవలెనని నా కోరిక. ఈ కరపత్రము లెంతయో ఆహ్లాదము కలిగించుచున్నవి. మీ ఉద్యమము జయము పొందగలదని నమ్ముచున్నాను.

నూజివీడు,
15-10-43.

ఇట్లు,
రంగయ్యప్పారావు.

పర్వారు

చిగురు మామిడి గున్న చిన్ని కమ్మని పాట
దిక్కుల కెగదన్ని దించె మిమ్ము
సెలయేటి యొయ్యారి యొలికించు నునుసిగ్గు.
వినువీధి కెక్కి చూపించె మిమ్ము
చికిలి నవ్వుల పువ్వు చెఱిగించు ఘుమఘుమ
ప్రియము లోఁబడి పల్కరించె మిమ్ము
కాపు వట్టిన కొమ్మ తీపిపుట్టు రసమ్ము
గిట్టుబాటుగ నిచ్చి పట్టె మిమ్ము

ఇంత సర్వ సౌఖ్యరసాల హేమ హర్మ్య
రత్న డోలికా సుకుమార ప్రభువులైన
తెనుఁగు దొరలార! నేఁడు మీ దివ్య నవ్య
దర్శనము గాదె! భాగ్య నిదర్శనమ్ము ॥



కృతిపతి,

శ్రీ నూరుద్దీన్ సాహెబ్ గారు.

౨

నూరుద్దీను సఖా ! మహాకవివరేణ్యుల్

గుండె లెవ్వాని గం

భీర ధ్వానము, జేసి ప్రబద్ధలయి, దేవి

దివ్య గంగానదీ

ధారాపాతములైనవో కనవె! నీ

దర్బారులోఁ దిగ్గిత

మ్భారాగ్రేసర చక్రవర్తి దయ మోజుఁ

దీర్ప రప్పించుమీ॥

3

అంతఁడే యాతఁడు చిన్ననాఁటి చెలికాఁడై

నీకు నీ చూపులో

హితుఁడై నిల్చిన కోటి నాగులను; బ్రాహ్మీ

పూజ్య సామ్రాజ్య భూ

షితుఁడై నచ్చెలి! మీ నిరంకుశ కళా

జీమూత సంఘాంత మూ

రుత మేమాత్రమొ సోకి, పిడ్గులను వైరుల్

పైన గుప్పించెరా॥

౪

సాహసలక్ష్మి నీ పసిఁడి శాలకు
దాసిగ నుండఁబట్టి స
న్నాహము లెన్నియో కదలె నాఁడును
నేఁడును సర్వకార్య స
మ్మోహనమూర్తి నీ కడకు; మూఁపున
బర్వు మఱెంత యున్నదో
యీ హరిణాక్షి వంక మనసిచ్చి
కనుంగొన పిచ్చిపుట్టునే?॥

౫

వంచెడి వాఁడు లేఁడిల సవాలని
మీసముఁ ద్రిప్పి లేచి క
వ్వించిన వాని కత్తి మెఱపించెడి
వాని కుమార్తె, యింత గ
ర్వించెడి నీ ప్రభుత్వ పృథివీస్థలి
కెట్లు రుచించెనో నిదా
నించుము నూరుదీనుదొర! నిక్కము
నిల్కడ మీఁదఁ దేలెడిన్।

౬

మా కుల పౌరుషమ్ము విని మా కీఁక
    దాసులు గండఁటన్న, మై
నాకుని జూచి వంగునటె నవ్య
        యుగోదయ దివ్య వజ్రి? నీ
వాసుల పుష్టితోఁ గులకకయ్యా!
        పకాశక; నూరుదీను! ము
ల్లోకము మెచ్చు నా సుమతలోవరి
        ముచ్చట ముందు నిల్వుమా॥

౭

ఎవఁడో రండిఁక మీసమున్న మగవాఁడీ
        పెద్ద దర్బారులో
కవితా ఖడ్గము దీసి వాని పయి దూకఁ
        వచ్చె నా బిడ్డ; ము
న్నన తారాలను గాశికావడిలో
        విన్యాసమ్ముగా జూపు వా
రివలెఁ బూర్వుల నెత్తి మొత్తుకొను వారిఁ
        గాంచి లెక్కించ దే।

౮

ఈ రాజ్యమ్ము మహాన్నుఁడో గెలిచి నేఁడీ
మూఁడు లోకాలలో
వీరాగ్రేసరు లైనవారి కవితా
భేరీ ధ్వనుల్ లేనగా
ఔరా! క్షత్రియజాతి మాఁడనిన రాజ్యం
బిత్తురే? మెత్తురే?
నూరుద్దీను సఖా! స్వయంవర సభా
న్యాయత్వముఁ దెత్తువా?॥

౯

పోనీ; ఆంధ్రకబీర! నీ మృదువచో
మోహాస్త్రముఁ జేసి, యా
న్యాయత్వంబును దీసి, దేశమున హిందూ
ముస్లిముల్ సఖ్యముఁ
గానాలాపన జేయు తారకము
కన్యాకై ప్రసాదించుమీ
నీ నెచ్చుంబున కిచ్చగించు నిఁక నా
నీలాలు పారాణియై॥

౧౦

నగరీరాజ మనోహరుం డొకఁడు
నానా లోక లావణ్య కా
న్త్య గురుత్వమ్ము గను, కళా ప్రభుత్వమును నా
వ్రజాంగిలోఁ జూచి; యీ
మృగమత్తేభ వరాహ ఘోషలు ప్రమతిన్
మించంగ బూజించి, జో
డుగ దింపించెను బుష్పవృష్టి నిఁక
నూరుద్దీను నీ దేవిపైన్॥

౧౧

జో హవఁడో కనుంగొని యశోధనులై
చనుడంచు నెంతయో
వేఁడితి గాని; యీ బరువు వేయుట
యేమిటి నీ బలాలు నా
వాడకు దించి నట్లయిన పత్నిఁక
నిల్చునె నాకు నీవు మ
న్నిడవు నూరుదీను! మఱి నే నిల
నల్గురి వేపువాఁడ నిన్॥

౧౨

దో'బూచుల్ బుసగొట్టు పట్టణములో
దుర్గా ప్రసాదమ్ముచే
నా బిడ్డగా గని పెంచికొంటి కవితా
నారీ కిరీటమ్ముగా
ఏ బాబింక నవాబు చంక గలఁడో
యీనాఁడు తేలాలి; మీ
రో బగ్గిలు తయారు చేసిరట
నూరుద్దీను! మా కేమిటో॥

౧౩

చిఱునవ్వు కిరణాలు విరఁజిమ్ము నా చిట్టి
నీ మేలిగుమ్మాల కేమి యిడునో
తియ్యని రాగాలు తీసినా చిన్నారి
నీ పైడి మేడ కే నిగ్గు లిడునో
ఒలికెడి ముద్దు మూటలు గట్టి నా పట్టి
నీ పూలతోట కే కాపు లిడునో
కొమ్మరైన గారాల కూచియై నాతల్లి
నీ చెట్టునీడ కే బూచు లిడునో

నీ ప్రఫుల్ల రాజీవ మాణిక్య మాలి
కా మయూఖ రేఖాంజలి నోము పంట
పండుటకు నా కిశోరి సంబ్రాలు వడెను
జయము నీకు! ఆంధ్రకబీర చక్రవర్తి॥

౧౪

ఇదిగో! మీసము ద్రిప్పి రోసమున కే
యింద్రుండు గుండెల్ బదా
బదలై గూలని కత్తికింత పదునుగా
బట్టించి యీ రాజ్య సం
పద నెట్లోడెనో నేడు చూపితిని నీ
పట్టాభిషేకమ్ములో
అది గుర్తింపుచు నూరుదీను దొర!
అస్తైశ్వర్య మార్జింపుమీ।

౧౫

కలమా! నీవును, నేను, నాలలన ప
కావ్యేందిరన్ ముద్దు మా
టలు గట్టించి, మఱింత కాలమును నెట్టన్
గల్గినామో; మహా
ప్రళయం బిచ్చటఁ బ్రొద్దుఁ బుచ్చు నెటులో
ప్రాణాల కింకన్, నవా
బుల కెందున్నను లోటు లేదని జవాబున్
చెప్పి యొప్పించుమీ॥

౧౬

నా వరహాల మూటవయి నా నగిషీ
రతనాల పేటవై
యీ వడగాడ్పులోఁ బడి మఱెంతటి
దేవిడి కేగుచుంటివో
నీవు నవాబు రాణివి, గణింపవు
మమ్మిఁక తల్లిరో! చిరం
జీవులుగా సుఖింపుము, కుచేలుఁడు
వచ్చిన పల్కరింపుడీ॥

మగవాఁడు.

దేవీ వరప్రసాద మహిమవల్ల మహాకావ్యాలు, మహానాటకాలు, మహాప్రపంచానుభవాలు రచించి తన దిగువనున్న వారందరి జీవనోపాధికిఁ దగ్గ దివ్యజీవ కవితా వసుంధర సృష్టించాడు.

ఈ మహాకవిని మొట్టమొదట తెలుసుకోలేక తృణీకరించి తిరస్కరించి చిట్టచివరకి పద్యాలబత్తులంతా దాసానదాసులై ఊరేగించారు. ఇతడు సౌందర్యోపాసకుడు. నిరంకుశ కవితాప్రపంచ మార్తాండుడు.

ఇతని విచక్షణాశక్తి అతిసున్నితమై ప్రతివిషయ రహస్యాన్ని సూక్ష్మంగా గ్రహించి చూపెట్టగలదు. అన్యులవద్ద ఇటువంటి అనుపమాన ప్రతిభా ప్రభావము శతాంశముకూడా కనిపించదు!

ఎల్లవేళలా తన నయన వీధులలో మనోహర వసుంధరా లతాతన్వి కులికి కులికి వినూత్న నవరత్న వినిర్మల ప్రేమ సౌధ శిఖరాగ్రమునకు ఎగబ్రాకి గర్వించుచుండును.

ఇంతసుకుమార నిరంకుశ కవితాసాంగర్య చక్రవర్తి వినూత్న విభూషితాంగియైన మనోహర మహామహిళాలలామ నోముపంటల్ని మహాకావ్య నాటకారామ శృంగార సీమలలో పండించి రసికజన సార్వభౌములైన వసంతులనుసంతోషసాంతులను జేసి దిగంతకీర్తి జ్యోత్స్నాల్ని వెలిగించి స్వయంప్రకాశమాన సహస్రాంశుడై సమస్త కళాప్రపంచ సహస్రాక్షుడై త్రిలోకైక దివ్య నవ్యకవితా సౌందర్యలక్ష్మిని ఏలి జగజ్జనని కడుపు చల్లగా పండించాడు.

ఇటువంటి అప్రతిహత కావ్యకళా ప్రతిభావంతుడై అనర్గళ జీవకవితా ప్రవాహాలను పొంగులు పొంగించి అమృతభావతరంగాల్ని మిన్ను ముట్టించి త్రిభువనైక పూజ్యులైన దేవతలను పరవశత్వము జెందించి శృంగార నందనవనాన్ని పుష్పఫలభరిత శోభాయమానంగా విలసిల్లజేసి విఖ్యాత వ్యాఖ్యాత కళాప్రపంచ పాకశాసనుడై నిరంకుశ కవితాపరమేశ్వరుడై ప్రకాశించాడు.

ఈ మగవానిని మరిపించగల అపూర్వ దివ్య నవ్య కవితాసుధారస మహాసముద్ర తరంగాల్ని లేపి నానాకావ్య కళానావికుల్ని తల్లడిల్ల జేస్తా.

సోపానం 1

బుద్ధిని ప్రధానగురుస్థాన మందుంచి ధర్మభిక్షుని, భాషాభిక్షుని పెంపుతున్న మహావిద్వాంసుల్నందర్నీ విశ్వసించి వాళ్ళకి నానాసంఘాల నైలుపెట్టెల్ని తగిలించి నడిపించే వాడు కవి.

వారివారి గమ్యస్థానాలు గుర్తించి దింపించటం కవిచేతిలో పని. నడుంకట్టి, చెట్టాపట్టాలుపట్టి, సహనం పట్టి మహాభారం మోయటం పండితుల పని.

సమస్తకార్య ఘటనాపటిమ పట్టించుకునే ప్రజలు ప్రయాణీకులు. టిక్కెట్టిచ్చేవాడే భగవంతుడు.

ప్రపంచంలోకల్లా పెద్దమెజార్టీ సంపాదించిన భగవన్మతాన్ని నమ్మినట్లయితే ఈ బళ్లేవి గాడితప్పవు. (Universal Idea యూనివర్సల్ ఐడియాని పట్టుకుంటే.)

నస్తున్నవాడు వామనుడు.

ముందుముందు సమాధానాల్ని ఇవ్వడానికి పద్యాలబత్తులైన సమస్త సాహిత్య బలిచక్రవర్తు లంతా సర్వ సన్నాహాలతో సిద్ధంకండి.

వీణ్ణిచూచి లోలోన వద్దని బలవంతపెడుతున్న మీలోగల శుక్రాచార్యులవారి మాట పెడచెవిని పెట్టండి. మీ ప్రతిజ్ఞాపరిపాలన కొనసాగించుకోవటానికి మీ బిరుదులు నిలపెట్టుకోవటానికి దానమివ్వండి. ధన్యులు గండి.

పాఠం 2

విచక్షణాదృష్టిగల విద్వాంసుడు రసికజన మనోభిరాముడైనప్పుడే కవితావస్తువేదో గుర్తుపడతాడు. అంతేకాని అవలీలగా అందరికీ అందుబాటులో కొచ్చేది కాదు కవితావస్తువు. అందరి కందుబాట్లో వుండేవాళ్లు పద్యాలబాస్తులు.

సాధకబాధకాలతో సాహిత్యాన్ని గుర్తించినట్లు కవితావస్తువును గుర్తించలేరు. పుస్తకాల్లో చెప్పిన దినుసులన్నిసంపాదించి సమస్తమైన ఔషధాలుతయారు చేసినంతమాత్రాన వైద్యంగాదు. సేద్య మౌతుంది. రోగాన్ని కనిపెడితేనే వైద్యుడైనట్లు కవితావస్తువును

గుర్తించినప్పుడే కవికుల చక్రవర్తి అవుతాడు. అయితే కవితావస్తువును గుర్తించలేని పుణ్యాత్ముడు ఎంతసరుకు చూపిస్తే ఏం ప్రయోజనం?

ఇప్పటిదాకా భాషాభిమానులు భాషాపోషకులు కనిపిస్తున్నారుగాని, కవితాభిమానులు కవితాపోషకులు కనిపించటం లేదు. ఎందుచేతనంటే, యేది కవితా వస్తువో వింటానికి నిజమైన నిఖార్సైన రసికజన సార్వభౌము డింతవరకూ దిగి లేదు.

ఈ కనిపిస్తున్న మహావిద్వాంసులకు, విమర్శకులకు తమతమ చేతుల్లో వచ్చిపడుతున్న పుస్తకాల్లోది కవితావస్తువు కాదని కానరాని అసంతృప్తి లోలోన వేధిస్తూ వుంటున్నది గాని, పైకి ముట్టుకు విప్పి చెప్పకుండా తమ తండ్రి, తాత, ముత్తాతల గౌరవం కాపాడుకొంటున్నారు.

అదివరకు దాకా మహాకవియనీ, కవిసార్వభౌముడనీ, మేజంట్ల సహాయంతో, పత్రికాసంపాదకుల పెద్ద అండతో, చాటించుకునివూరేగుతున్న తన పెద్దవాళ్ళందర్నీ తిరస్కరించి, కాదని, తిరగబడితే పూర్వంనుంచి

భద్రంగానడుస్తున్న వంశప్రతిష్ట పటాపంచలై యేటేటా వచ్చితడుతున్న వారితాలూకు వార్షికాలు, బహుమానాలు, మర్యాదలు, సౌకర్యాలు బందాయ్యాని యెవరూ కాదని గుట్టు బయట పెట్టడంలేదు.

ఆదినుంచి వస్తున్న నిబంధనలకి నియమాలకి పెద్ద ఊకమిచ్చి, గ్రాంథిక భాషానఘూటీ సంసారాన్ని దివాలా కాకుండా చూస్తున్న సాహిత్య పరిషత్సభాపతులతో నవయుగ నాగరికులు వివాదం పెట్టుకొని నవ్యసాహిత్య పరిషత్తు ఒకటి లేవదీశారు. దాంతో గ్రామ్యభాషని వ్యవహారభాషని ఆదరించి ప్రాచీన సరస్వతీ కృపాకటాక్షం తెచ్చిపెట్టి, రకరకాల రంగుల్ని అద్దకాల్ని అద్దించిన క్రొత్తక్రొత్త చీరెల్ని కట్టపెడుతున్నారేగాని ఇందులో యెవరూ కవితావస్తువుకోసం దీక్షపట్టలేదు.

స్తో పా సం 3 (విశ్వనాథ)

వర్ణించడానికి ఎన్నో విశేషణాల్ని తగిలించి పాడల కొడుతున్న ధోరణిని చూడండి. ఇటువంటి ధోరణే కవిత్వం అని లోకానికి పెద్దనమ్మకం పట్టుకొన్నది.

మదన మహీపతి ప్రసవమార్గణ భిన్న శరీర, దీనతా
స్పద పరిపాండురానన, విసర్పిత నీలపటాభిరామ, స
మ్మద మధులిట్ప్రదాహృత తమాల నికుంజలతాంత శయ్యపై
మదగజయాన పండుకొనె మాధవ రాధిక వేపమానయై.

(శృంగారవీధిలోది)

అంటే మధుమాసలక్ష్మి వచ్చిలేపగా మన్మథ భూపాలునియొక్క పూలబాణాలచేత మాధవరాధిక బ్రద్దలైన శరీరము గలది, దీనత్వంవల్ల తెల్లమొహం బడ్డది, నల్లనిచీరె ధరించి మనోహరమైనది, సంతోషముతో రేగి తేనెటీగలు ముసరిన తమాలపు పొదరింట్లో పూలపాన్పుమీద మదగజయానయై అభిమానము గలదయ్యై వణుకుతూ పడుకొన్నది.

ఇన్నెందుకు? ప్రేమసుధారస మత్తచిత్తలైన మధుపములమధ్య తన దొరని వెదకి, వెదకి సొమ్మసిల్లిందని దించకూడదు? అసలు విరహావేదనతో పడివున్నదానికి ఇన్ని విశేషణాలు తగిలించి, చూస్తున్న లోకానికి తెచ్చిపెట్టింది చాదస్తమా? కవితా ప్రశస్తమా?

అసలైన సిసలైన కవిత్వం ఇదేనని, దీన్ని కౌగిలించి సుఖం అనుభవిస్తున్న రసికులెవరైనా ఉంటే బయటపడి కొంచెం పుణ్యం కట్టుకోండి.

వర్ణనకి తూకం వుండాలి. తూకంవున్న వర్ణన సమయాసమయాలు చూపాలి. సమయానికి సందర్భానికి బాంధవ్యం చూపించి, తూకం గల వర్ణనతో నడిపిస్తున్న కథావ్యక్తుల్ని, నానాకథాకాంశాలు గల రంగాల్లో కాపాడాలి. ఈ బలం కేవలం కవితా లేఖినికే వుందిగాని సాహితీ లేఖినికి లేదు.

ఇంత వర్ణన వర్ణించి యీ పద్యంలో భావం పోషిస్తు, పెడుతున్నారుగాని కవితాభిక్ష మాత్రం ఎత్తగూడదు.

అయితే యీ వర్ణనలోకూడా అధికారం గల పదవి కనిపించడం లేదు. "మదనమహీపతి ప్రసవమార్గణ భిన్నశరీర" అంటే ఎంత చప్పడైందో చెవులు చెబుతై గాని, పస యేమిటో ఏవీ చెప్పలేవు. ఇందులో మదన మహీపతి ఇదివరకే పుష్పబాణు డనిపించుకొన్న వాడైనప్పుడు, మళ్ళీ మదనమహీపతి ప్రసవమార్గణు

అనటం ఎందుకు? ఇంకా మరెవరన్నా పూలబాణాల వారున్నారా? చెప్పండి? పైగా దీనత్వంతో తెల్ల మొగం పడిందన్నారు. దీనశబ్దాన్ని బహిర్గతం కానీయకుండా తెల్లమొహం పడి వడలి పోయిందంటే, దీన లక్షణాన్ని చాటించడం లేదా?

ఇన్ని వికారాల్లో వున్నది నల్లని చీరె ధరించి లోకానికి అభిరామంగా ఎట్లా కనిపించింది? సుకుమార కుసుమ శయ్యమీద పవళించిన యీ లతాతన్వి, మృదువైన పూలబాణాలు తగిలి వేగి వేగి లోకానికి ఎట్లా కనిపిస్తుందో వూహించాలి. అతుకు పడని యీ అలంకారాన్ని పెద్ద పెద్ద పదాలతో బిగించి పడేశారు గాని, యింత స్వల్పై వూడిపోకుండా కాపాడుకో లేక పోతున్నారు?

అన్ని రసాలలోకల్లా శృంగారం సుకుమారరసం. కాని కలంలోంచి దింపాలంటే చాలాకష్టతరం. ప్రతివాణ్ణీ నిలబెట్టి తనిఖీచేస్తే శృంగారాన్ని ఎంత మోటతరహాగా దించిందీ కనిపిస్తుంది. దాంతో వాళ్ళ సత్తాకూడా

తెలుస్తుంది. ఎంతో సౌందర్యోపాసకుడైతేగాని, శృంగారాన్ని కురిపించలేడు.

క్రొన్నన వింటి దెబ్బలకు కోమలి
మేను మఱెంత బ్రిద్దలై
యున్నదొ గాని. దేని కిక నోపక,
ధారక మేమి పోక సం
పన్న కళాప్రపంచ పరిపాలన
శాసనరాగమైన సై
కొన్నది లేక లోన పడుకొన్నది
శ్రామగ గుండె పీచుగాన్.
(మనోహరంలోది)

దీని తూకంకూడా చూడండి?

అయితే కటువుగా వెగటుగా వుందని మొహాలు చిట్లించుకుంటే తేలదు. అసలు చూపు పడాలి. పస దేనిలో వుందో తేలాలి. అంతేగాని, బోయీలు మోస్తున్న పల్లకీలో కూర్చున్న వారిది కాదని, త్రుణీకరిస్తే తగాదా ఘనీభవిస్తుంది.

ఏది కవితావస్తువో తేలేవరకు వదలి పెట్టను. ఎవడు కవిసామ్రాట్టో నిర్ధారణయ్యే దాకా కట్టిపెట్టను.

ఇంకోటి, సామ్రాట్టుల్లో నాకుపనిగాని మిగతా సామంతుల్లో నాకు నిమిత్తం లేదు.

పెద్దలైనవారికి నిజమైన దాసుణ్ణి నేనే.
నిజంకోసం లేచిన నిరంకుశుణ్ణి నేనే.

స్రో పా సం 4 (వి॥ వ॥)

కవితా చక్రానికి కాలచక్రానికి తేడా లేదు. రెండింటి ధర్మానికి చుట్టరికాలు చాలా వున్నై. ఆరు ఋతువులు. ఆరు ఆకులై తిరుగుతున్నై. ఈ కాలచక్ర గమనంవల్ల కనిపిస్తున్న జగత్కల్పతరువు ఎన్నివిధాలుగా మారుతున్నదో, అదేమాదిరి కవితాచక్ర గమనంవల్లగూడా యీసాహిత్య కల్పవృక్షం యెన్నో శాఖోపశాఖలు వేసి, నానారకాల చివుళ్ళతో, ముదురుటాకులతో, మొగ్గలతో, పూలతో, పిందెలతో, కాయలతో మారి కనిపిస్తున్నది.

అంటే కాలచక్రానికి సమస్త ప్రకృతి కట్టుబడి వున్నట్లు కవితాచక్రానిగ్గూడా ఈ విశాలవిశ్వసాహిత్య కల్పతరువు కట్టుబడి, మృదు 'పల్లవ పత్ర పుష్ప ఫల

భరిత శోభాయమానంగా వుంటుంది. చివరికి సాహిత్యం కన్న కవిత్వమే గొప్పదన్న మాట తేలింది. ఒప్పుకోండి - ఇష్టంలేకపోతే తప్పుకోండి.

గడియారంలోపల చక్రంవంటిది కవిత్వం. అది తిరుగుతుంటేనే సాహిత్యపు ముల్లులు నిమిషాల్ని గంటల్ని చెప్పి గంటలు కొట్టిస్తుంటై. గడియారంలో చక్రం కనిపిస్తుండక పోవడటంవల్ల అంతా ముల్లులే వుందని ఇప్పటిదాకా ముల్లులు పెత్తనం చలాయిస్తున్నై. కనిపెట్టండి.

నిర్దయుడైన గోపరమణీప్రియుణ్ణే గుండె పగిలి స్మరిస్తున్న రాధికయొక్క మదనవేదనలో లేచినట్టు వంటి మహావిదాహావహ్నికి కన్నీరు బురదై ముఖం వదలిందంటున్న యీ ధోరణి చూడాలి.

నిర్దయుడైన గోపరమణీ ప్రియునే
స్మరియించుచు బూత్తిగా
నిర్దళితంబయై హృదయ పీఠిక
మిప్పటికిన్ మహా పిపా

సార్ద్రితమైన యట్లు తరస్సా పరి
ఖిన్న కపోల బాష్పవాః
కర్దమ లిప్తమై యతిప్రపము ము
ఖాంబుజ మెల్ల వాడెఁబో॥

(శృంగారవీధిలోది)

అయితే హృదయం పద్మం, ముఖం పద్మం అయినా, యీ సంస్కృత వాఙ్మయపు తాలూకా బిళ్ళబంట్రోతుల చేతుల్లో ఏం ముద్ర వున్నదోగాని, యింకా కాళ్ళూ చేతుల్నీ గాక మిగిలినవన్నీ పద్మం గానే ముద్రిస్తారు. ఒకచోట పద్మాన్ని చెప్పినప్పుడు ఇంకోచోట ఇంకోదాన్ని తీసుకోవాలి. ఇంకో సంగతి పద్మానికి ముఖానికి వికాసంలో పోలికవున్నప్పుడు, బురదకి పద్మానికి చుట్టరిక మెట్లా లేకపోయి వదలి పోయిందో చెప్పాలి. ఉష్ణాంశునివల్ల పద్మాలు వికసిస్తై.

పంతులుగారు బురదలో కాలుపెట్టకపోతే జారి పడేవారు కారు. అర్థం లేని జటిలపదభూయిష్టమైన సమాసాలతో అలంకారాల్ని చేస్తున్న పనితనమంతా పాండిత్యానికుందిగాని కవిత్వానికి లేదు. వర్ణనతో.

యేదోవొక రూపం కనిపిస్తుంది. అంతమాత్రాన అది కవిత్వం కాదు. ఇహ దీన్నికూడా నిలవేయండి. పసే మిటో తేల్తుంది.

నేరక దేవి కాటుకివి నిర్దయుఁడై
చనెనో యటంచు మి
న్నేఱు, ఈ మహోజ్వర మహేశ్వర
దారుణ దాహతాప
విస్తారముచే ప్రవాహము ప్రశాంతముగాఁ
ద్రవహించి పంకమై
యేరికిఁ జిక్కుచున్నది మఱెప్పుడు
లేచునో పంకజమ్ముగాఁ.

(మనోహరంలోది)

నిర్లక్ష్యంతో నిజాన్ని ఎవడు చెప్పడో వానిలో వున్న యేదో పాడుగుణం వెంటనే బయటపడుతుంది. పట్టి చూస్తే యిది కొందరివద్ద బోధపడుతుంది.

అంతేగాకుండా అన్నికూతలు కూయటం పట్టుబడ్డ హాస్యగాడిమల్లే పూర్వగ్రంథాల సాంప్రదాయాలన్నీ తమ వ్రాతలతో పోల్చుకుని చూపిస్తుంటే నవ్వొస్తు

న్నది. అంతటితో ఆగక, ఇది నా గొప్ప రచన, ఇది నా గొప్ప గర్జనంటే నవ్వలేక కడుపు చెక్కలౌతుంది.

ఇట్లా అన్నారని మహాఋషి సామ్రాట్టులైన వ్యాస-వాల్మీకులతో మొత్తుకొని దండూరాకొస్తే మరీ మంచిది. పనిలోపని. వాళ్ళ పసా బయట పడుతుంది.

పరాధీనుఁడై అస్వతంత్రుఁడై వొకరితో పోల్చుకొన్న వాఁడు మహాకవి కాఁడు. ఇహా తిక్కనా చేసే వాళ్ళంతా మహాకవు లెట్లా అవుతారు? నన్నయ్యాభట్టు నడకనీ, తన నడకనీ అడుగుబద్దపెట్టి కొల్చి చూపిస్తే మెచ్చ తగ్గ విషయుంకాదు. ఎవడూ త్రొక్కని త్రోవ త్రొక్కి ఎవడూ చెప్పనిమాట చెబితే మెచ్చుకోవాలి.

సోపానం 5 (దేవులపల్లి)

ఎంతో కాలంనుంచి లంగోటాలు బిగించి కసరత్తులు చేసిచేసి బిస్కత్తులమీద విలుచుకునిపడ్డయూ పెద్ద వస్తాదులంతా ఏకుస్తీలో తెనుగు పంజాదెబ్బ చూపించి నోబుల్ప్రైజు (Noble Prize) కొట్టుకో

న్నారో చెప్పండి? ఇవ్వాళ్టా ఈ దిక్కున భక్తిగా ప్రోత్సాహకర్తలు లేకున్న పంక ద్వారికి, నక్కి నక్కి యెవరికీవారు మొహాలు దాటుస్తున్నారు.

ఇప్పుడింకా తప్పించుకోవటానికి సందు లేదు. అన్నివసాలు లిచ్చి గోదాలోకి దించే ఘడియ వచ్చింది. ఈ దసరా పండగల్లో వెనకటి వెంకన్న పులివేషాలు పనికిరావు. పుటకతో పులియైనవాడు దూకాలి గాని, ఊశ పేశాల రంగు పూసుకొని... కూడా తప్పెట్లు కొట్టించుకుంటున్న వేషధారులు దిగి చిందులు త్రొక్కితే ప్రయోజనం లేదు.

ఇటువంటి మూతోన్నాయకుల జబర్దస్తీ చూడండి. వీళ్ళు విదేశవ్యాపారాల్లో చాలా లాభాలు తీసి మేడలు కట్టుకున్నారు. చిగుళ్ళు, కోయిళ్ళు, చీకట్లు, జీమూతాలు, ఝరులు, గిరులు వీళ్ళకి సులభంగా సాక్ష్యం చెబుతుంటై. కవితావిరహం గాని, వనితావిరహం గాని, చూపులో పెట్టుకొని చెప్పేదానిని సమన్వయించుకొని కనిపెట్టండి.

వ్యంగ్యచిత్రాలు చిత్రించి నిఘారైన కవిత్వ నిదిగో వినమని బలవంతపు సంగీతంతో మురిసిపోతున్న ముచ్చట వినండి.

తిమిరలత తారకా కుసుమములఁ దాల్చ
కర్కశ శిలయు సజీవకళల దేఱ
మ్రోడు మోక చిగురులెత్తి మురుపుచూప
జగము నింత స్వేచ్ఛాగాన ఝరులనింతు.

(కృష్ణపక్షంలోది)

ఈ జాపితా వర్ణనకోసం దిగింది. ఇదే కవిత్వం అని లోకానికి పెద్ద భ్రమ జనితాదోషం బిగిసింది. అసలు వస్తువు తట్టనివాని చేతికి దట్టంగా వర్ణన పట్టుకుంటుంది. ఈ వర్ణనతో ఏడుకొండలవాడి కొండ మెట్లు కట్టుకొచ్చి అసలు వెంకటేశ్వర్లుణ్ణి చూపించక కోతుల కోతికొమ్మంచి ఆడుతున్నారు.

ఈ కోతికొమ్మంచి ఆటలు పాటలు కవిత్వమైతే కనకాభిషేకాలు చేసే వాళ్ళంతా భూఖండాన్ని ఖాళీచేసుకుపోవల్సిందే. ఇదికాదంటే కస్సుమంటారు.

అవునంటే యస్సంటారు. అయితే యెంత కసరికొట్టినా నా కవితావస్తువేదో ప్రసాదించకుండా వుండను.

ఈ తిమిర తమాలనికుంజ హేమలతలు
మతులు సెడి చందమామను మాయపుచ్చి
తొంగి తొంగి చూచుట దేని దోహదంబొ
శ్రావ్యమైన స్వేచ్ఛాగాన ఋతుల కెఱుక.

(మనోహరంలోది)

దీనిచెవులు మీరే పిండి అడగండి.

ఇంకా ఆకాశం బ్రద్దలయ్యే అంత సంగీతం తీస్తే యీ కుటిల కఠిన దాస్య శృంఖలాలు తెగి పోవల్సిందే నంటున్న విషయంలోంచి వలకపోస్తున్న గోలకూడా వినండి.

క్రౌర్య కౌటిల్య కల్పిత కఠిన దాస్య
శృంఖలములు తమంతనె చెదరిపోవ
గగన తలము మార్మోగఁగఁ గంఠమెత్తి
జగము నిండ స్వేచ్ఛాగాన ఋతులనింతు

(కృష్ణపక్షంలోది)

ఇదేం కవిత్వమయ్యా అన్నమాట వీరిచెవికి పడకపోబట్టి ఇన్నాళ్ళూ ఇదే చలామణి చేసుకో

మన్నారు. అయితే శృంఖలాల్ని, తెగాలంటే బాగుం
టుంది గాని చెదరాలంటే యేం బాగుంటుంది? చెదర
టానికి పమిటా?

ఇహ దీని మజా కూడా చూడండి, వంకలు
కొట్టుకుంటూని గాదు చూడమంటున్నది. వంకలు కని
పెట్టి కృతార్థుణ్ణి చేస్తారని.

నీలి మేనాల దొరసాని మేలిముసుగు
ఇచట గాలి దుమారమ్ము లెస్సి లేపి
గొప్ప కట్టడముల నెట్లు గూల్చు ~~ఇచెనో~~ నదిపెను
ప్రాప్యమైన స్వేచ్ఛాగాన ఝంఝల కెలుక.

(మనోహరంలోది)

ఇట్లా తెల్పాలిగాని, తేరగా ముద్దుమాటలుగట్టు ముత్యాలవంటి మాటల్ని ముందు పెట్టుకొని జలతరంగిణి వాయిద్యం వాయిస్తుంటే యెట్లా తెల్సుకోవటం! తెలకపోతే మాది సాహిత్యవాయిద్య మని చెప్పకోండి. అంతేకాని అసమర్థతా శూరత్వంతో ధిక్కారాలు సేయటానికి నిర్లక్ష్యంగా త్రోసివేయటానికి సాహసించకండి ఇదమిద్ధంగా యదార్థం తేల్చే బలిమి విశ్వనాథుడు

లోకాని కిస్తే మత్ ప్రథమగురుడైన తద్విశ్వనాథుడే చిన్ననాడు నాకీబలం ఉగ్గుపాలతో పోశాడు.

అసల్దాని అంతుపట్టక యేదో దిగిన సరుకు పట్టుకొని యిది యీ జాతిదనీ, అది ఆజాతిదనీ యిట్లా కాని వాటి కెన్నెన్నో పేర్లు తొడిగి కీటలుమీదకు తీసుకొచ్చి పెళ్ళిళ్లు చేయటం చాలామోసం - దోషం. అంతుపట్టేవరకు అన్వేషణ తగినపనిగాని అన్యాయం తగిన పని కాదు.

సోపానం 7 (కాటూరి - పింగళి)

సాధకబాధకాలతో సాహిత్య సామ్రాట్టులైన విచక్షణా దృష్టిగల మహా విద్వాంసులే ధర్మభిక్ష పెట్టటానికి, భాషాభిక్ష పెట్టటానికి అర్హులు.

అటువంటి ధర్మకోవిదు లీనాడు బక్కోపకోపేత్తే దిక్కూ-మొక్కూ లేక యెందున్నారో కనిపెట్టేవాళ్ళు కఱవై కనిపించనప్పుడు నిలబెట్టే మహనీయులకోసం యెట్లా చూడటం?

ఆర్భాటాలతో పటాటోపాలతో ఏవో డిగ్రీలు తగిలించుకొని కొనాకులు మేస్తున్న నోరుగల వాళ్ళంతా పరీక్షాధికారులై, మహాసభాధ్యక్షులై తయ్యారుతా ధమితా యని వెడలి నప్పుడు ఇంకా, వెనకటి నిష్ఠగలైన వేదశాస్త్ర విద్వాంసులమొహా లెవరు చూస్తారు? సన్మానాల్కి యెవరి గడప త్రొక్కనిస్తారు?

అటువంటప్పుడు యింకా డిక్రీలు ధరించుకొన్న వాళ్ళేసంటే చెలామణీ కాకుండా వుంటుంది? అంచేత ఇటువంటి మహాశయులే వాగను శాసనులై కూర్చు న్నారు. వీళ్ళు వల్లించి జల్లించేదంతా సాహిత్యమైనప్ప టికి, ఇదే కవిత్వమని నానారకాల పేర్లు పెట్టి గదమా యించి పెత్తనం చలాయిస్తున్నారు. ఆయ్యవార్లంగారి చేత భుజంగముద్ర వేయించుకొంటేగాని మోక్షానికి దారి దొరకనట్లు వీళ్ళచేత పీఠకలుగాని కాటుకలుగాని పెట్టించుకుంటేనే తప్ప, మిగితా ఇకిలించుకొంటూ బయల్దేరిన పండిత ప్రకాండాసకి దారికనిపించదు. ఇహ వీళ్ళ గురుదేవుల కలంలో పసగూడా చూడండి. బుద్ధుడు రాజ్యాన్ని వదిలిపెట్టి ప్రాణాలు బిగపట్టి

సంపాదించిన అహింసా తపోధనాన్ని సమస్త లోకానికి ప్రసాదించటానికిగాను ప్రబోధిస్తున్న ధోరణివంక చూడండి.

చరియింపరే! పాపసంఘాత తిమిర ప
లాయన మంత్ర మస్తేయ పథము
పాలింపరే! యపవర్గ మార్గ కవాట
పాటనమ్మిది సత్య వాఙ్నియమము
కైకొనరే! లోక కల్యాణ కృద్ధర్మ
సాంఘాతం బహింసా వ్రతమ్ము
అంగీకరింపరే! యలరు వింటికి దురా
సదమైన యీ బ్రహ్మచర్య దీక్ష
తాల్పరే! శాంతి దాంతి నిధానములకు
మహిత సిద్ధాంజనమ్ము సమత్వ బుద్ధి
ఆమయజరాప మృత్యువు లంటనీని
శీల కవచమ్ము దీని గైసేసి కొనరె.
(సౌందరనందంలోది)

ఇందులో కవిత్వ మెక్కడ దాక్కుందో కంచు కాగడా పెట్టి చూచినా కనిపించటం లేదు. అసలు పాప శబ్దం దిగనీయకుండా "చీకట్ని దింపి దీనినే పాప

అనుకొనేటట్లు కలం సవసవక పోవడంవల్ల కలంలో నిస్సత్తువ చాలా కనిపిస్తుంది.

ఇంతకూ పంతులుగార్కి కావల్సిందేమిటంటే పాపసంఘాత తిమిరం పలాయనమంత్రం జపిస్తూ తర్లటం కావాలి. అది అన్వేయషణలో దొరుకుతుంది కనక వెరిగి తెచ్చుకోమంటున్నారు. ఇటువంటి గాడిమీదే మిగతా పాదాలుగూడా పడ్డై.

అయితే యిట్లా దిగిన ధోరణి కవిత్వ మెట్లా అవుతుంది? విషయాన్ని యిన్ని మడతలు చుట్టి చుట్టి ప్రస్తరం కట్టినంతమాత్రాన కవిత్వంగాదు. సాహిత్యమౌతుంటె. పాపసముదాయమైన చీకట్ని మొత్తమొత్తగా చితకగొట్టి అణవిబట్టించెడి పెద్ద తేజస్సును చూడమంటే పంతులుగారి తీసివేత లెఖ్ఖ కొంత రైటౌతుంది.

ఇట్లా చెప్పటం ఎక్కిరించటం గాదు. ధిక్కరించటం గాదు. ముఖ్యమైన కవితావస్తువేదో దాన్ని తిన్నగా లోకానికి రుజువుపఱచటానికే చెప్పటం. ఇంకో మాట. ప్రజాబాహుళ్యానికి వ్యంగ్యంతోనూ, ధ్వని

తోనూ, పరిచయం వుండక్కర్లేదు. ఎవరికి వారికే అంతర్వాణి బోధిస్తూ వుంటుంది. ప్రజాబాహుళ్యానికి అవసరమైనదీ ముఖ్యమైనదీ సాహిత్యమేగాని కవిత్వం గాదు. ధర్మ ప్రచారానికి సాహిత్యమే ముఖ్యంగా వుపకరించేది.

నానారకాల కూరగాయల్ని కలిపి పోస్తున్న సాహిత్యమూర్తులు కవిత్వాన్ని తెచ్చి తిరగమూతగా వేసుకోవాలి. అంతా తిరగమూతలో ఘుమాయిస్తున్న కూరకోసం వాచిపోతారు గాని, విడిగా తిరగమూత బొక్కటానికి లేచిపోరు. సాహిత్యానికి కవిత్వానికి వున్న అవినాభావ సంబంధ మిదే. ఈ తిరగమూత పెట్టడం పట్టుపడక పట్టికూరనారల్ని తఱిగితఱిగి బోకరిస్తున్నారు. ఇంతకూ చెప్పేదేమి టంటే తిరగమూత పడ్డ శాకపాకాల్నే కవిత్వాలనమంటాను. తిరగమూత పడ్డ నా కూరగూడా చూడండి.

కాంచరే! యింత చీకటి కోణములనుంచి
గండాలు తప్పేడి కాలి దారి
ఏలరే! కూడునీళ్ళటు పుట్ట కున్నట్టి

యుచ్చు బిగిసెడి నిక్కచ్చి మాట
అడ్డగించరె! ప్రాణమొడ్డి జంతువులపైఁ
గటిక వాని కఱకు కత్తిదెబ్బ
కంచె పెంచరె పెద్ద మంచె పడ్డ పొలాన
లేడి గుంపులు మూకలేని పగిది
ఈ యనంత గంభీర లోకైక దివ్య
నవ్య సౌందర్య సౌశీల్య వవయుగ నవ
రత్న పద్మ సద్మ రథ సారథ్యమునకు
బట్టు కొనరయ్య! యీ భగవన్మతమ్ము.

(భగవన్మత భాష్యంలోది)

ఈ విమర్శ మెచ్చులకోసం దిగిందికాదు. కవులెవరో తెలియకుండా నడుస్తున్న లోకానికి కవులు కానివారిని పట్టి చూపించటానిగ్గాను దిగింది. అదివరకు వారంతా మహాకవులని భ్రమించి, ఖర్చుపడి, కష్టపడి మోస్తున్న పుణ్యాత్ములుగూడా గ్రుడ్లుతేమి మీద పడతారని తెలుసు. ఇట్లా ఆగ్రహం పడేవారికి నే నెప్పుడూ జడిసేది లేదు. వారి పుష్పుకీ పప్పుకీ నే నేనాడు రొట్టలు వేసేవాణ్ణి గాదు.

పత్రికాసంపాదకులకీ లక్ష్మీసంపన్నులకి నే నీ అఘాయిత్యంతోనే గిట్టకుండా పోతున్నాను. నాకు భగ

వదాష్టే ఐశ్వర్యం, ఆయుర్దాయం. ఎప్పటికైనా సరే చెబుతున్నా నేనంటే రోతపడ్డవాళ్ళూ మండిపడ్డవాళ్ళూ నాకు ప్రియమైన బంధువు లౌతారు. వాళ్ళ పవిత్రజీవిత ధర్మమార్గం కోసమే నే నేడుస్తున్నది.

సోపానం 7 (రాయప్రోలు)

మీ అలవాటుచొప్పున ఎవరి కవిత్వం బాగుంటుందో చెప్పండని అడుగుతారేమో? అట్లా అడగటం మానేయండి. ఇంకా ఎవరికలం పసందైందని అడగండి. బాగుంటుంది. దాంతో ఏతగాదా లేనలేదు. లేకపోతే దీని మూలంగా చిత్తజల్లు లెక్కన్నై పూరు మురిగి పోతుంది.

ప్రతివాడూ తలో దస్తరం తెచ్చి పడేస్తాడు. దానిలో వున్న దిక్కుమాలిన పద్దు లెన్నెన్నో విప్ప పోస్తాడు. ఇవన్నీ నిక్కచ్చివి కావంటే దూసిపోస్తాడు. ఇహ వాటిలోంచి బయటపటటానికి దేవుడు దిగిరావల్సిందే.

కవిత్వం అంటే కనిపించకుండా ఇంతగారడీ చేస్తున్నవాడి కష్టమనుకోండి. అందుచేత ప్రతివాడి దస్తరం లోకి చేరగా వచ్చిపడదు. ఇదెవరికీ తెలియకపోబట్టే బేళ్ళకు బేళ్ళు దస్తరాలు తయారై తలగడలైనై.

ఇంత తేలిక ఏ దేశంలోను లేదు. ఇంకోటి. అయిన్దానికీకాన్దానికి జతచేసి ఖరీదుకట్టడం యీ దేశంలో తప్పితే మరే దేశంలోను కనిపించదు. ఎక్కాలు, లెఖ్ఖలు, పద్దులు, పత్రాలు పద్యాలతో పోట్లాలు కట్టి పడేస్తున్న వాణ్ణల్లా పెద్ద అందలాని కెక్కించి, కవి సార్వభౌముడనీ, కవిసామ్రాట్టనీ, శ్లాఘించి వూరేగిస్తున్నదిగూడా యీ దేశమే.

ఇక్కడ అమ్మాయికి చిమ్మిరి తొక్కుతున్నారంటేసరి నానా రకాల పద్యరత్నాలూ అచ్చాఫీసుల్లోంచి తొంగి చూస్తై. నానాటికి మన పెద్దవాళ్ళ ప్రయోజకత్వం యిట్లా పగిలిపోతున్నది. ఇందులో వొక్కడూ నోరుగలవాడు లేడు.

లేకపోయినప్పటికి తమ కంటే తెలిక చిట్టాల్ని తయారుచేస్తున్న పతాలాల్ని వెంటబెట్టుకొని జబర్దస్తీగా

మట్టుకు పైకి కనిపిస్తున్నారు. పైగా వాళ్ళల్లో వాళ్ళకే వొకళ్ళని చూస్తే వొకడికి భయం. అందుచేత ఎక్కడైనా తటస్థపడ్డప్పుడల్లా వొకళ్ళకొకళ్ళు వంకవంక దణ్ణాలు పెట్టుకొంటూ మూసివాయనాలు పుచ్చుకొంటుంటారు.

ఇదంతా వొకరి వెల్తి వొకరికి తెల్సి కప్పిపుచ్చుకోవటానికి ఆడుతున్న భాగోతం. ఎవరెట్లా ఏడిస్తే నీకేం. నీపనేదో నీవు చూచుకోక, వంక లెందుకు చూడడ మని గొణుగుతుంటారు. అన్నారని యెందుకు రోష పడటం? అర్థాలు, అనర్థాలు తెలియక నడుస్తుంటే చివరికి అంతా యెదురే అవుతుంది.

అసలు పికశారికాకీరపంక్తికి అర్ఘ్యపాద్యాదులిస్తే శ్రావ్యంగా కాలంగడుస్తుంది. అట్లాగాకుండా చెవిదగ్గిర గుక్క త్రిప్పకుండా సంగీతం తీస్తున్న దోమ గోమాన్లు గూడా అర్ఘ్యపాద్యాదులిస్తే యింకా బ్రదుకనిస్తయ్యా చెప్పండి?

పిలిచి పీటవేసి పెళ్ళికొడుకును చేసి, పూలహారాలు వేసి, ఫలహారాలు ముందుపెడితే క్షణంలో

సమాధానం చెప్పగల సత్తా యెంతో కనపడుతున్న దే గాని, ఎక్కడి దగ్గరా నిఖార్సైన, నిర్మోహమాటమైన సరుకు కనిపించటం లేదు.

కొంతకాలం క్రిందట తలగుడ్డ సామ్రాట్టులు తమ మూగనోము పత్రికలో ఎంతోమంది పద్యాల బత్తుల్ని తోలుకుపోతుంటే చూచాను. అందులో పాడి గలవి లేకపోయినా పేడకడి వేసేవి మట్టుకున్నై. కష్టపడి పత్రికనిండా ఎరువు పోగేసుకున్నారు కాబోలు.

ఇహా గుండెగలవాడెవడన్నా వుంటే కలాన్ని కాగితంమీదికి దింపి బలాన్ని చూపించండి. అంతేగాని ఒకరి చెవులు ఒకరు కొరుక్కుంటే యిరుక్కుంటారు.

పెద్దల పెద్దరికాన్ని నా నిశిత లేఖినితో గౌరవించుకుంటేనే గాని లెఖ తేలే ఘడియలు రావనుకొంటాను.

భాషారసాల తరువెక్కి చిగురుటాకులు మెక్కి, రామాయణ శ్లోకాల్ని దింపుతున్న వాల్మీకికోకిలకి

మ్రొక్కుబడులన్నీ చెల్లించి, లేత ముదుళ్ళు వెలార్చు తెనుఁగు నుడికారంతో, కదళీఫలపాకసిద్ధులు కాకుండా పంతులుగారు చూతఫలపాక సిద్ధులైనా బాగుండేది. కోకిలపాటలోంచి పిచ్చుకపాట దిగిదు. ఇదీ రసరాజు ధోరణి. ముద్దుగా నడిచింది.

మామిడిచెట్టుమీద కల మంత్ర
　　　పరాయణుఁడైన కోకిల
స్వామికి మ్రొక్కి యీ యభినవధ్వని
　　　ధారణ కుద్యమించితిఁ
కోమల గోస్తనీ రుచులకుఁ గదళీ
　　　ఫలపాక సిద్ధికిఁ
లేములు దీర్చు మా తెనుఁగు క్షేత్ర
　　　ముదుళ్ళ వెలార్చు వేడుకఁ
　　　　　　　　(రమ్యాలోకంలోది)

చివరసాలరసాన్ని పాకంపట్టకుండా అరటిపండు గుజ్జు పాకం పట్టడానికి దిగారు. కోకిలింకా కదళీఫల పాకాన్ని యిచ్చే దెట్లా? వీరి అభినవ ధ్వనిధారణ నిచ్చే దెట్లా? ఆద్యంతాల కెక్కడా బాంధవ్యం కలవ లేదు. ఇది కవిత్వం కాదు. దాని తరహా యిదిగో.

పడమటి గాడ్పులో స్వరము పాకము
పట్టెడి యింత పాటగాఁ
డడవిలో యెంత కోమల కళామృత
సాగర చక్రవర్తియై
అడుగులు పెట్టి నాఁడో ! యిక నాతని
యద్దులజాడ పూడిపో
యెడి యుగమందు రాఁదని మరెవ్వఁడు
లేవని దారి వేసెదఁ.

(భగవన్మతిభాష్యంలోంచి)

"దీని లో తెంతో మీరే తెల్పండి. పేరు ప్రతిష్ఠలు ఇచ్చి అందర్ని మోసేది లోకం. పేరిచ్చి నప్పుడు చంకలు కొట్టుకొని, పోరొచ్చి పడ్డప్పుడు తోకముడుకొని వెనకటి బడాయిల్తో సమాధానమిస్తే లోకానికి సంతృప్తి లేదు. పందానికి, పంతానికి లేవండి. కావల్సివస్తే నా పత్రికలోనే జాగాయిస్తా.

సోపానం 8 (శివశంకరశాస్త్రి)

డాబుసరి వేషం వేస్తేగాని వాళ్ళు జాగ్రత్తగా పెట్టుకొని మాట్లాడరు. ఆఖరికి ఏడుకొండల వేంక

రమణాయిగూడా వేషం లేకుండా ప్రత్యక్షంకాలేదు. పనిపాట్లతొందర వల్లగాని, లేక కరువుకాలం కావటం మూలంగాగాని, పట్టువస్త్రాలు, బిళ్ళమడతలు తగిలించుకోకుండా బయటపడితే మట్టుకు మొక్కుబళ్ళు కాదుగదా ఎక్కడా అన్ని పచ్చిమంచినీళ్ళుగూడా పుట్టవు.

అందుకని ఎట్లాగో అట్లాగు తిప్పలబడి, వొక్క వేషం బాగా వేసుకొంటే గాదు. ప్రక్కన భజనపరులు గూడా వుండాలి. లేకపోతే యేంప్రయోజనం వుండదు. అంచేతనే నోరూ వాయీ లేని దేవుడుగూడా యిన్ని వేషాలు వేసుకొని, యింతమంది భజనపరుల్ని వెంట పెట్టుకొని బ్రతుకుతున్నాడు. ఈ వేషాలు లేకపోవటం వల్లనే కాంబోలు నా కాగితాల కెవ్వడూ లేవటం లేదు.

ఈ బక్కచిక్కిన కాగితాలు ఏ మహారాజుగారి చేతులోంచన్నా, లేక ఏ సైన్స్‌ఛాన్సలరు చేతిలోంచన్నా దిగుతుంటే కళ్ళకద్దుకొని, చేటంత మొహం చేసుకొని చెప్పుకోలేక చెప్పుకోలేక బాధపడతారు. ఖర్మంజాలక దేవుఁడెప్పుడన్నా పేదవాడింట్లో దిగితే. చుట్టుపట్ల యీ మేడమిద్దెలవాళ్ళంతా దయ్యమని గోల

పెడతారు. నిజంగా దయ్యము మొహల్లో దిగితే దేవు
డనమని గ్రహిస్తూఉంటారు.

ఇల్లిల్లూ తిరిగి కాని ఖర్చుగాని కవిత్వప్రసంగం
వినిపిస్తుంటే అయిష్టాన్ని యీ కరువుకాలం మీద
పెట్టి వికారముఖాన్ని తెచ్చుకుంటున్నారు. పైగా
ఇంత బ్రహ్మవిద్య తెలుసుకోలేక పోతున్నారని పిచ్చి
వాడికింద కట్టేస్తున్నారు.

ఇహ ఇటువంటి నిరర్థక నిర్వాహక పటాటోప
మహా భయంకర భటాచోరుల్ని శోధనచేసుకొని,
అమాయక ప్రజారాజ్యాన్ని కొల్లగొట్టి ప్రతిచోటా
బ్రహ్మరథాలు పట్టించుకొని, డాంబికాచార్యులైన
యీ సాహిత్య పర్వతరాజులు ఇంత గుర్తునిద్ర సమాధి
నిమగ్నులై, యే యిష్టదేవతా వరప్రసాద సిద్ధికోసం
లేవకుండా వున్నారో కనిపెట్టి మేల్కొలపండి. అభయ
మివ్వండి. పూర్వప్రతిష్ఠ తుడిచిపెట్టని ప్రాచీన కైప్రస్తా
మని చెప్పండి.

తండ్రిమాట వినక యెదురుతిరిగిన ప్రహ్లాదుణ్ణి
అంత తేలిగ్గా వదలక నయానా భయానా వినిపించటా

నికి ప్రయత్నించారు. వంశగురువులైన చండామార్కు-
లవారిచేత హితోపదేశం చేయించారు. కేవలం ఇప్పుడు
కూడా అటువంటి సాధనోపాయాలన్నీ చేసి చూస్తే
మంచిది. ఈ మానముద్ర పనికిరాదు.

ఫలాఫలములసంగతి జయాపజయముల సంగతి తర్వాత. ముందే దారిలోకొస్తారో చూడండి. అట్లా కాకుండా మేము హిరణ్యకశిపుల కంటే మహావర ప్రసాద బలపరాక్రమ సంపన్నుల మని, నిర్లక్ష్యంగా నిరంకుశముగా సంచరిస్తే యీ ప్రహ్లాదుడు మీ మార్గానికడ్డంరాక మానడు.

ఇంతవరకూ గంటలతరబడి రోజులతరబడి పూరూరా వుపన్యాసాలు కొట్టివచ్చిన వస్తాదులందరికీ యీ గోదాలో దిగటానికి గుండె లెందుకు జారిపోయినవో తెలియటంలేదు.

ఇంతకూ కావల్సింది కవితావస్తువు. ఏ కలం నుంచి దిగిన పుస్తకంలో చూపిస్తారో ముందుకు రమ్మనండి. అట్లా కాకుండా పంటి మల్లన్నమాదిరి కుంటి

కాళ్ళు కప్పుపుచ్చుకొని పైకి బుర్రమీసాలు మెలిబెట్టి గాండ్రిస్తే జడిసేది లేదు. కొయ్యకాళ్ళు తగిలించుకొని జీవయాత్ర గడుపుకొంటున్న సంగతి బాగా తెలుసు.

•

వెనకటి రోజులింకా పున్నయ్యని చంకలు కొట్టుకుంటానికి వీల్లేదు. మమ్మల్నెవరూ కవులుకాదంటారని చప్పరించి చాటుమాటున రొట్టలు వేయటం పనికి రాదు. కోపం వస్తే పరవాలేదు. ఇంటికి పట్టిన బూజు దులిపి, కన్నాలు పూడ్చి, సున్నాలు కొట్టి, అలికి అలంకారాలు చేయటం పందికొక్కులకీ, బల్లులకీ, తేళ్ళకీ, జెర్రులకీ గిట్టనిమాట నిజం. అంతమాత్రాన పండగ చేసుకోవడం తప్పదు.

•

అయితే అహంకారానికి తోడు అసమర్థతా శూరత్వంగూడా వీళ్ళ కెంత వుందో చూడండి. ఇహ వియోగావస్థ పాతబాణీతో వినిపిస్తూ దిగుతున్న దోషాన్ని యెట్లా తెల్సుకో లేక పోతున్నారో గమనించాలి.ఇది పోయిన ప్రియురాలికోసం విలపించడం.

ఎంతయు సంతసించు హృదయేశ్వరి
పున్నమ రాత్రులందు మి
త్కాంత విలాస సంపద లఖండితమై
తనరారుచుండు నా
స్వాంతము చూచుచుండగనె స్వప్న
విధంబుగ మాయిపోయెనే
యంతయు, భాగ్యదేవి కుపితారుణ
దారుణ వీక్షణంబులన్.

(శివశంకరశాస్త్రిగారి హృదయేశ్వరిలోది)

ప్రియుడు చంద్రుడు. ప్రియురాలు కలువ. చంద్రు డుదయిస్తే కలువ వికసిస్తుంది. చంద్రుడు కనుపించ నప్పుడు ముకుళించుకొనిపోతుంది. ఇక్కడ తన హృదయేశ్వరి పున్నమ రాత్రులందు అఖండవిలాస సంపదలతో విలసిల్లు తున్నదనగా ఏమిటంటే! తన దివ్య దర్శన భాగ్యంవల్ల సంతోషంతో ప్రకాశిస్తున్న దన్నమాట.

అయితే శాస్త్రిగారికి దయ రాకపోవటం వల్లనే భాగ్యదేవి కుపితారుణ దారుణ వీక్షణాల్తో అంతా స్వప్నంచేసి మాయమైనట్లు స్ఫురిస్తున్నది. వెన్నెల్లో

హాయిగా కాలం గడిపిన ఉల్లాలు కోపమెందుకు తెచ్చు కోవల్సివచ్చిందో యేమోనని అనుమానం తోస్తుంది. శాస్త్రిగారు వెన్నెల్ని చెప్పినప్పుడు కోపాగ్ని తగిలించకుండా వున్నట్లైతే అపోహాపుట్టేదికాదు.

ఈ మార్గాన కవిత్వమే దిగితే యీ దోషం యెక్కడా పట్టదు. కాదుగనుకనే బాధ పెట్టింది. అయితే ఎత్తుగడలోనే ఎంతయు సంతసించు హృదయేశ్వరనటం కవితా లక్షణం కాదు. ప్రియుని దర్శన భాగ్యం వున్నమాత్రాన అయినట్లు ఇక్కడ ఎంతయు సంతసించినమాట కూడా అపరూపాన్ని ధరించాలి.

ఇంకా; భాగ్యదేవి కుపితారుణ దారుణవీక్షణంబులన్న వాక్యంలో కుపితశబ్దం అనవసరం. అరుణదారుణవీక్షణాలే కోపాన్ని స్ఫురింపచేసేటట్లు కలం నడవాలి. అట్లా నడవకపోతే దిగినసరుకు సాహిత్య మౌతుంది. ఇంకా అదెట్లాదిగాలో నా కలాన్ని చూడండి.

ఎంతో; కళాప్రఫుల్ల సుమ హేమలతా
రమణీలలామ యై
అంత ప్రసన్న రాత్రులలో హాయిగ,

దేలిన భాగ్యరాశి; యే
పంతము జేసి నేఁడు తల వ్రక్కలు
చేసెడి స్వప్నరాశి యై
వింతగ మారిపోయెనొ, గుభిల్లున
గూలెను నామ సౌధముల్.
(మనోహరంలోది)

దీని అంతు మీరే కనుక్కోవాలి.

అసలు కవితా వస్తు వేదో చెప్పుకొనే దాఁకా బుధులు సమాధానా లివ్వటం పరమధర్మం. గ్రుడ్డొచ్చి పిల్ల నెక్కిరిస్తున్నట్లు భావించు తోసిపుచ్చటం ధర్మ విరుద్ధం. గోపాలుఁడు బాలుడైనప్పటిక, అవలీలగా గోవర్ధనగిరి నెత్తి అందరి ముప్పులూ తీర్చాడు.

"గడ్డంబు నెఱసిన గాఁడు పెద్ద" అనేనీతివాక్యాన్ని చులకన చేయకండి. నాకు సమాధాన మిచ్చినంత మాత్రాన మీ వోళ్ళోనుంచి వచ్చిపడే పరువూ ప్రతిష్ఠా నాకేం అక్కరకు రాదు. అయినా మీవంటి ధర్మ కోవిదులకు ఎంతో సహనం, అనుగ్రహం వుండాలి.

ఎల్లకాలం ఈ విద్యాసింహాసనం మాకే వుండా లన్న దురాశ పనికిరాదు. పిల్లవాళ్లకి పెత్తనం వొప్ప

చెప్పకుండా మహారథులై యెల్లకాలం పెత్తనం చెలాయించిన శతవృద్ధ భీష్మ ద్రోణాదు లేమైనా కౌరవ వంశాన్ని కాపాడారేమో చెప్పండి.

సోపానం 9 (పింగళి సూరన్న)

కవితావస్తు ప్రదర్శనం ప్రధాన లక్ష్యంలో పెట్టుకొని, పదుం గట్టుకొని ఈనాటి నవ్యసాహిత్య సామ్రాట్టుల్ని కవ్విస్తూ వెలమీాదికి దిగిన నా కలానికి తగిన సమాధానం మరెవ్వాళ్లైనా యివ్వావచ్చు.

అధునాతన భాషా ప్రభుత్వాధికారుల్నే నేసడిగింది. మిగతా సాహిత్య సైన్యాధిపతుల్ని, నానావిధ గ్రంధనిర్మాతల్ని నేను లెఖలో పెట్టుకోనే లేదు. వాళ్ళ బలాబలాలేవీ నా లెఖ్ఖ చేయలేవు. కోపుతెన్నటం పట్టు పట్టడం చేతకానివాళ్ళు ఎన్నికూంతలు పెడుతున్నప్పటికీ ప్రయోజనం లేదు.

నాటురకాల ధోరణి మార్చుకొంటే కొన్నాళ్ళకి నా చూపులో పడతారు. అంతేగాని దాణా బుట్టలు పెద్దవి పెట్టుకొని కళ్ళు చెదిరేటట్లుగా ఊొమ్ములు

మోపురాలు పెంచుకొంటేగాని కోటప్పకొండ ప్రభ లాగటం రాదు. సాహసం ఉండాలి. ఉపాయం తట్టాలి. అప్పుడు పందెం కొట్టి ఘనులుగాని అంతే తెలియాలి.

ఇహ ప్రాచీన ప్రబంధ పురాణ సామ్రాజ్యాల్ని కదలిస్తాను. వీళ్ళ సత్తాగూడా చూపిస్తేగాని, కవిత్వం యెంత అలివిగాని కష్టసాధ్యమైనదో తెలియదు. తేరగా వున్న పుస్తకాల్లో నడుమ అనేకరకాల మలారాల్లోకి దింపుకుని మోసుకొని బాసిన్యాలబస్తాలతో చెవులు దిబ్బెళ్ళు కట్టేసున్నారు.

వీళ్ళంతా పురాణ సాహిత్య కుటీరాల మార్గం పట్టుకొని వారసత్వాలకోసం వేళ్ళాడుతున్నారు. వీళ్ళ చూపుపట్ల మొనగాడి సాముగరిడీలుగూడా చూడండి.

ఇది కల్పనా ప్రబంధ కల్పతరువైన సూరన్న కళాపూర్ణోదయ భావకుసుమం. ఇతని ప్రతిభా ప్రభావాలు ఎల్లా తేలినయ్యో చూడండి. అభిమానించ వద్దనను. కవిత్వమిదేనని అపోహ పడవద్దంటాను.

తమిఁ బూఁదీగెలఁ బూగుటుయ్యెలల బంతా
లాడుచుఁ దూగునా

కొమరుం బ్రాయపు గబ్బి గుబ్బెతల యంఘ్రుల్
సక్కగాఁ జాగి మిం
టిమొగంబై చనుదెంచు తీవిఁ గనుగొంటే!
దివ్యమౌనీంద్ర! నా
కమృగీనేత్రలమీద కయ్యమునకుఁ
గాల్చాచులా గొప్పెడిన్!

(కళాపూర్ణోదయంలోది)

కలభాషిణి తన చెలికత్తెలతో సంతాలాడుతూ పూల తీగెల తూగుటుయ్యాల లూగుతుంటే, నాక లోక సౌందర్యవంతురాండ్రపైఁ కయ్యానికి కాల్చాచునట్లుగా వుందని నారద శిష్యుఁడైన మణికంధరుడికి తోఁచినట్లు పింగళిసూరన్న కలం చెప్పింది. ఇతని లేఖినికి అడ్డు పంచనివారూ లేరు. బుర్ర త్రిప్పనివారూ లేరు.

ఇక్కడ ఉయ్యాల వూపుల్ని వృథాగా పోకుండా కయ్యానికి కాల్చాచేటందుకు వాడుకున్నాడు. అయితే కయ్యానికి కాల్చాచేవాళ్లు రెండుకాళ్లూ చాచరు. ఉయ్యాల వూపుతో రెండుకాళ్లూ చాచబడుతున్నైఁ. ఎప్పుడైతే రెండుకాళ్లూ పైకి లేచినవో అప్పుడు తల్ల

అధోముఖాన్ని పెడుతుంది; అసహ్యాన్ని అశ్లీలాన్ని అందిస్తుంది.

అంచేత పూవులో లేచిన కాళ్ళని, పూవుని యింకా తీసుకోకూడదు. అసలు స్వభావ సౌందర్య కిరణాలు కవిత్వానికి ప్రాణాలు. యీ సంగతి గుర్తించని యీ పింగళి సూరన్న కలంలోంచి వట్టి చాదస్త ప్రాస తప్ప కవిత్వ మెక్కడా దిగ లేదు. ఉయ్యాల పూవుని నా కవితా చాతుర్యంలో చూపెస్తున్నా చూడండి.

తుల(దూగఁ దిగుచున్న నందనకళా
  దోర్వీర్య సౌందర్య వ
స్తులతాతన్వుల నొక్కయూపున వనిన్
  దూనీగలన్ జేసి, వి
స్తుల గర్వాతిశయమ్ముతో మధుర తంతుల్
  మీటి యీ గందు కో
యిల మా స్వర్గపు ప్రాణితోడినది గాదే
  తూగుటుయ్యాలలన్॥

(మనోహరంలోది)

ఇట్లా కలం నడిస్తే కవిత్వం కనిపిస్తుంది. ఇది

సహజ సౌందర్యోపాసకుని సొమ్ముగాని, బీరువాలు తెరచి బిరుదులు పెట్టుకొన్నవారిది కాదు. ఈ సంగతి తెలియనంతకాలం ఏదో చాదస్తధోరణి కూరికూరి కావడి పెట్టె గ్రంథాలు మోసుకొస్తున్న వాళ్ళని కవులంటే సహించవలసి వుంటానా?

సోపానం 10 (బమ్మెర పోతన)

కవితా సంస్థానం నాది. సాహిత్య సంస్థానం మీది. కవితారాజ్యం నా యేలుబడిలో నడవాలి. నేనీ కవితారాజ్య పట్టాభిషిక్తుణ్ణి కాకమునుపు, నా కవితా రాజ్యాన్ని సాహిత్యసామ్రాట్టులంతా ముట్టడించి, నానావిధాలా చికాకుల బఱచి, చిక్కిరిబిక్కిరిచేసి అయోమయాంధస్థలోకి దించి, ధూమరాక్షసిని నలుమూలలా తాండవింపజేస్తూ, కదలకుండా మెదలకుండా గ్రుడ్లురిమి గాండ్రిస్తుంటే నేనెట్లా చూచి సహించేది? అంచేత తీవ్ర రూపం ధరించాల్సి వచ్చింది.

నేను సాహిత్యసామ్రాట్టునని చెప్పించుకోవడం చెప్పుకోవడం, యెట్లా ధర్మంకాదో, అట్లాగే మీరు

సున్నం గానుగాడే వాళ్ళని, ఊాలు అప్పా కచ్చులు కొట్టే వాళ్ళని, సున్నాన్ని, ఊాళ్ళని పెద్ద పెద్ద బొక్కసాలలో పోసి మోసుకొచ్చేవాళ్ళని, సుతా రంగా తాపీపని చేసేవాళ్ళని కలిపి, యింజనీర్నంటే యెంత నవ్వొస్తుందో, యీ కనిపిస్తున్న నానారకాల సాహిత్య సంపన్నుల్ని కవిబ్రహ్మ లంటేను, కవి సార్వ భౌములంటేనూ, నా కంత నవ్వొస్తున్నది.

ఇది గ్రహించకుండా ఆగ్రహిస్తే మట్టుకు మీా లోంచి లోకానికి ఎంత ఐశ్వర్యం, యెటువంటి ధర్మ భిక్షా దిగుతుంతో కనిపెట్టే జగస్సాక్షి సిద్ధంగావున్నాడు.

ఇహ ఎత్తుపడ్డవాటికి ఏటేటా దానకళా ప్రవీ ణులు ఖర్చుపడి, కష్టపడి, చిట్టూ, తవుడూ ఎంత కలిపి మెఘుతున్నప్పటికీ పుర్రు పేడేస్తున్నైగాని, కవితా శ్రీరాన్ని ప్రసాదించటం లేదు. ప్రసాదిస్తే మట్టుకు నోబెల్ ప్రైజ్ ఇప్పిస్తా. ముందుకొచ్చి కవ్వించండి.

ఇటువంటి వాళ్ళంతా ప్రోగై, భక్తిలో మునిగిన పరమ భాగవతోత్తముణ్ణి గూడా తమకు తోడుగా వుండటానికి కవికింద కట్టేసుకొన్నారు. నిజంగా నేను

[illegible] సుగారి వాళ్ళని, తాలు అన్నా [illegible] వాళ్ళని, సున్నాన్ని, తాళ్ళని పెద్ద [illegible] సుకొచ్చేవాళ్ళని, సుతా [illegible] కలిపి, ఉంజకిచ్చిం [illegible] కనిపిస్తున్న నానారకాల [illegible] బహ్మాం లంటును, కవి సాక్ష్య [illegible] కూ, నా [illegible] ఎవ్వస్తున్నది.

[illegible] కారించకుండా అనుగ్రహించే మాకు మీ [illegible] రించి లోకాన్ని ఎంత ఉన్నత్యం, ఈటువంటి కర్మ [illegible] కవిపట్టు జగన్నాక్షి పెద్దంగాపున్నా [illegible]

[illegible] పచ్చిందగ [illegible] దానకళా ప్రవి [illegible] లలు [illegible] కే, [illegible] డే, చిట్లు, తప్పులు ఎంత కలిపే [illegible] పుకు పి [illegible] యున్నే గాని, కవితా [illegible] ప్రసారించలం లేదు ప్రసాదిస్తే మాకు [illegible] కైకి ఇప్పుడా ముందుకొచ్చి కవ్వించండి

ఇటువంటి వాళ్ళంతా ప్రోగై, భక్తిలో మునిగిన పరమ భాగవతోత్తముణ్ణి కూడా తమకు తోడుగా వుండటానికి కవితంప కట్టుసుకొన్నారు నిజంగా నేను

కవినే కాంబోటు ననుకొని, యీ భక్తశిఖామణిగూడా వాల్ పోష్టర్లు వేశాడు.

పైగా తనకు తల్లిగా వున్న సరస్వతిని యెన్నెన్ని పేర్లు పెట్టి, యెట్లా వోదారుస్తున్నాడో చూడండి. కవిత్వానికి యిటువంటి దోషమాపాదించదు. ఆపాదిస్తే కవిత్వంకాదు. కీచకులవంటి వాళ్ళకీ అమ్మనంటున్నాడు. పైకి కనిపించని మారీచులవంటి వాళ్ళకి అమ్మటం సమ్మతమేనన్నమాట.

కాటుక కంటినీరు చనుగట్టుపయిం
బడ నేల యేడ్చెదో
కైటభదైత్య మర్దనుని గాదిలి
కోడల! యో మదంబ! యో
హాటకగర్భురాణి! నిను
నాకటికిం గొనిపోయి యల్లక
ర్ణాట కిరాట కీచకుల కమ్మ
త్రిశుద్ధిగ నమ్మ భారతీ॥—

(భాగవతంలోది)

ఓ మదంబ! ఓ హాటకగర్భురాణి! ఓ కైటభదైత్యమర్దనుని గాదిలికోడల! కాటుక పెట్టుకొన్న

కన్నీళ్ళు రెండుచళ్ళమీద పడేటట్టుగా ఎందుకేడుస్తావే? నా పొట్టకోసం నిన్ను దుష్టుల కంటగట్టను. త్రికరణ శుద్ధిగా నమ్మమని బతిమాలుతున్నాను. ఏ కారణంచేత త్రికరణశుద్ధిగా లేక తనతల్లి కనపడ్డదో ఆలోచించండి.

ఇక్కడ కాటుక కంటిసీళ్ళని కారుమేఘాలగా తీసుకొని, స్తనాల్ని పర్వతాలలాగా చూచుకొని వ్యంగ్యంగా కలం నడిచినప్పటికీ మెచ్చదగ్గదికాదు. ఎందుకంటే! సరస్వతిని మాతృ దేవతగా సంబోధించి, తల్లి చళ్ళని వర్ణించడం ఏం ధర్మం? ఇట్లా అంటున్నది యీ భాగవతోత్తముని దూఱటంగాదు. ఇతణ్ణి పట్టుకొని కవిత్వ మిదిగో చూడమంటున్న మిగతా యీ పద్యాల బత్తుల్ని మందలించడం. దారిచూపించడం తప్ప మఱేం గాదు. నా కలంనుంచి యీ భాషాప్రపంచంలో నాల్గు సంఘాలుగా విభజింపబడ్డవారిలో యీపోతనామాత్యుడు మూడవ తరగతి వాడు. అనగా రసరాజన్నమాట. కష్టాలలోవున్న తల్లిని నాకలం యెట్లా వోదారుస్తున్నదో చూడండి.

దేనికి తల్లి ! నీ కడుపుతీపి గుఱించి
మఱింతగోల ? నీ
కూనలు గండులై ముదముఁ
గూర్చెడి చక్కని పైడికొండలై
మానధనమ్ము నిల్పుకొని, మాతృ
ఋణమ్మును దీర్చుకున్నచో
ఈ నదియేట దూకుము ! మహీతల
మంతయు మున్గిపోవగాన్॥ —
(భగవన్మత భాష్యం లోనిది)

ఇట్లా వోదార్చాలి. కవిత్వ మిట్లా కనబర్చాలి. చివరికి వీడు భస్త్రులన్న భయంగూడా లేక, ఇట్లా లేచాడేమని అంతా అసహ్యగించుకొని, జిల్లాయిలు పెట్టుకొని, నా చూపు తగిలినా మైలపడతామని భయం పెట్టుకొని, తొలిగి తొలిగి పోతారని బాగా తెలుసు.

బోదకాలు పుస్తకాలు వాళ్ళు నా పరు గందుకోలేరు.
మన దేశ భాషాసౌందర్య కిరణాల్ని
నానా దేశ భాషలలో తిరగబోస్తే
ఎంతనిగ్గు ఉందో తేలుతుంది.

స్తో హా సం ll (శ్రీనాథుడు)

ఇంత సాహిత్య సామ్రాజ్యవాణికి పరవశత్వం పుట్టించఁ గలిగిన కవిపుంగవుణ్ణి యీ తెనుఁగు గడ్డమీద చూపిస్తే మెచ్చుకొంటాం ... నిగ్గుకుంటూ. మన పురాతన పురాణ కాలం నుంచీ వెదకి గాలించి చూచినా, అంత జగద్విఖ్యాత కవిచక్రవర్తులు కనిపించటంలేదు. మనం మన పెద్ద వాళ్ళకి ఇతర దేశాలకు గిరాట్టువేసి దివ్య కవితా సురాపాట్లు లాగించుకొన్నప్పుడు చంకలు కొట్టుకోవాలి విశ్వనాథుడు కానివాణ్ణి సార్వభౌము డంటాము తగ తెలియకుండా భుజాలిచ్చి బజార్లలో ప్రాకగిస్తేమట్టుకు పేరిగాడికి ప్రతాపరుద్రుడి వేషం వేసినట్లుంది.

ఇంట్లో పిల్లుల్ని, బల్లుల్ని బెదరగొడుతున్న వాణ్ణి, సింహశార్దూల సంహార సాహస సార్వభౌముఁ డనటం మన తెనుఁగువాళ్ళకి బాగా పట్టుబడ్డది.

ఎవడిమాట సర్వసర్వంసహాస్థలి కెక్కి వృష్టిపాత లూపుతుందో, వాణ్ణి కవిసార్వభౌము డనటం ధర్మం.

ఎవడి మాట విని వారాసులు దొరికిపోవడానికి, తటపటాయిస్తుందో వాణ్ణి కవిసార్వభౌముడు అనటం మన ఖర్మం.

విచక్షణా దృష్టి, విమర్శనాపుష్టి లేని దాల యిన్ని సంచులు మూతులుకోసి ఖర్చు పెడుతున్న మందలో కవిసార్వభౌములు కనిపించరు.

కవిత్వం ఏదో, సాహిత్యం ఏదో కనిపెట్టగల రసికజన చక్రవర్తికి, అసలైన సిసలైన కవిసార్వభౌములు గోచరిస్తారు. వెంట దేవిరిగొట్టు పరాలాన్ని పెట్టుకొని, భజన చేయించుకొంటున్న స్తోత్రభాండాగార సుత్రామునికి చాదస్త సార్వభౌములు ప్రత్యక్షమౌతారు.

ఎన్నెన్నో స్తోత్రపాఠాలు కుంటికుంటి ప్రచారం చేసిన యింతింత రాంబోలు పొట్టల్ని యీ భట్రాజు పరాలాలు కాల ప్రవాహాని కెదురు లాక్కుపోతున్నై. ఇవాళ ఈ రాధాంతపడవలు వొడ్డుకు చేర్చడం మొట్లావున్నా, మధ్యలో అర్థం తిరక్కుండా వుంటే అంతే చాలు. వెనకటికి అమాయకులంతా దేనో్న నమ్ముకొని ఏటి

బడ్తారట. రాగారంగా మనవాళ్ళ తరహాలన్నీ అట్లా కనిపిస్తున్నై.

ఇహ యీనాఁడు కవిసార్వభౌముణ్ణి కనిపెట్టగల దాతలూ లేరు. శ్రోతలూ లేరు. ఎంత బాగా గ్యాస్ కొడితే అంత భగ్గుమని వెలిగే పెట్రొమాక్సులైటువంటి వాళ్లు నిలబెట్టిన కవిసార్వభౌముఁడి సత్తా చూడండి. వీని ఉత్తమమైన శృంగార నైషధ కావ్యం ఎంత గ్రామ్యమైన పాకాన బడ్డదో చూడండి. ఇతఁడు శ్రీనాథుఁడు ఇంత గసవంతమైన పేరుకలవాఁడు సార్వభౌముడై యెట్లా పరాధీనుడై శ్రీహర్షుడు రచించిన సంస్కృత శృంగార నైషధాన్ని తెనిగించాడో గాని, వాండితీపుష్టి భాషకి బాగా పట్టించాడు. వాపు బలమని భావించుకొంటున్న వెఱ్ఱివాళ్ళ మునాలోఁబడి భాషకి వాపు తెచ్చిపెట్టాడే గాని, ప్రపంచ ప్రాణమైన స్వభావ సౌందర్యాన్ని గుర్తించి కలాన్ని నడిపించలేక పోయినాఁడు. నడిపించగలవాఁడికి యీ చాదస్త ధోరణి దిగదు. దుర్యతానికి వచ్చినవాఁడు, తన తాత ముత్తాతల స్థితిగతులెత్తుకోడు. రోజువారీగా తాను తినే తిండిని

చెప్పుకోడు. ఎక్కడెక్కడ తిరిగి చేసేదీ విప్పి చెప్పడు. పాడు వాగుడు పారపోయడు ఇన్ని అవలక్షణాల్ని దులుపుతున్న పద్యాన్ని చూడండి తెలుస్తుంది.

నలినసంభవు వాహనము వారువంబులు
　　　　కులము సాములు మాకు కువలయాక్షి.
చదలేటి బంగారు జలరుహంబుల తూండ్లు
　　　　భోజనంబులు మాకు పువ్వుబోండి!
సత్యలోకముదాక సకల లోకంబులు
　　　　నాటపట్టులు మాకు నబ్జవదన!
మధురాక్షరములైన మా మాటలు వినంగ
　　　　నమృతాంధసులు యోగ్యులనుపమాంగి!
భారతీదేవి ముంజేతి పలుకు చిలుక
సమదగజయాన! సబ్రహ్మచారి మాకు
వేదశాస్త్ర పురాణాది విద్యలెల్ల
తరుణి! నీయాన ఘంటాపథంబు మాకు॥
　　　　(శృంగార నైషధంలోది)

ఆదినుంచి, కువలయాక్షనీ, పువ్వుబోండనీ, అబ్జవదనయనీ, సంబోధించుకొస్తున్నప్పుడు, మళ్ళీ అనుపమాంగి యని వర్ణించడం అనవసరం. అసలు మాట్లాడుతున్నప్పుడు మాటమాటకీ ఇన్ని పర్యాయ పదాల్తో

సంబోధించటం వాదస్పదమౌతుంది. అదీగాక తియ్య తియ్యని మాటలు వింటానికి చెఱుకురసం త్రాగి రాచక్కెర తేనె. అందుకే ఏకాంత ప్రదేశానికి తీసికొని పోయి సలచాకైన స్త్రీ గుణాలు గొప్పతనాలు చెప్పాలి గాని ఇలా చాటుస్తమైన నాగుమూర్తితో గలభా చేయ కూడదు. శ్రీ మహదృష్టంగాని పలుకుబడిలో తమ గొప్ప తనాలమీద తమ ప్రభుని ప్రతిభాప్రభావాల్ని తేల్చాలి. దాని సుజాతా నా కలం చూపిస్తున్నది చూడండి.

అవలీలగా మూడు భువనాలు దించెడి
మొనగాడు మేమన్న మ్రొక్కువాడు
పౌరుషంబుగ జక్రధారియై యేలెడి
కలవాడు మేమన్న తొలగువాడు
భీకరంబుగ సర్వలోకాలు దుడిచెడి
ముక్కంటి మేమన్న నక్కువాడు
సుకుమారముగ జిన్ని చికిలి నవ్వాలికించు
మధురాజు మేమన్న మాటలాడు

కనుక; మేమింక నెవ్వాని కార్య శౌర్య
వీర్య సౌందర్య సద్గుణ ధుర్యులమయి
వచ్చినారమో కనిపించి ముచ్చటించి
నీదు తండ్రిని మెప్పించి పోదు మబల॥

(మనోహరంలోది)

ఇంతకూ నే ననేదేమిటంటే! జాగ్రత్తగా వినాలి.

మన వాళ్ళంతా ఎక్కా గొప్ప చెప్పడంలో దక్షులేగాని లెక్క మట్టుకు చేయలేక పోతున్నారు. ఈ లెక్క చేయగలవాడి చేతిలోనే కవిత్వం కులుకుతుంది.

ఎక్కడో వొక్కవంక తీసి విమర్శిస్తేగాదని కవ్విస్తారేమో! భాండానికి వొక్క బెజ్జ మెక్కడపడినా చిల్లిదే అవుతుంది. పేరులో పూస వొక్కటి జారితే మిగతావికూడా దానిమాదిరిగానే తయారు.

ఇట్లా విమర్శిస్తున్నది పోట్లాటగ్గాదు. మన పెద్ద వాళ్ళంతా సాహిత్యాన్ని కవిత్వంగా భ్రమించి పెడ దారి బట్టారని చెబుతున్నా. ఇంతె మాత్రానికి పెద్ద వాళ్ళని దూషిస్తున్నానని నేరాలు మిరియాలు నూర వద్దు. మన పెద్దవాళ్ళంతా, ధర్మభిక్షకోసం భాషా భిక్షకోసం కలాన్ని అరగదీశారు. ఈ రెండు ధర్మాల్నే పాలించడం ప్రధానమనుకొని పాపం కవిత్వానికి వాచి పోయారు. ఇది తెలియనివాళ్ళు సాహిత్యంలోబడి పాచిపోయారు.

సోపానం 12 (కవిబ్రహ్మ తిక్కన)

ఎవడిలో ఎక్కువ ఉక్రోషం, అధికారం కరుడుగట్టుకుపోయింది వాడి మొహం, వాడి అహం చెప్పనే చెబుతుంది. వీడిలో అధికార మోహం కొంపులుకట్టి మధుర మంజుల వాగ్విలాసాలు, మాయా వ్యూహాలు కన్పిస్తూంటై. మధ్యమధ్య ఈ మారీచుడు అనేక అనామక ప్రేత మొహాల్ని కదిలించి, ప్రకటించి పట్టాభిషేకాలూ, కనకాభిషేకాలూ జరిపించి మిగతా అయోమయ, దౌర్భాగ్య జాతక పాతక పట్టాభి రాముళ్ళకి కన్ను కుట్టించి, భ్రమలు పుట్టించి పరిగెత్తుతుంటాడు.

పులులాంటి వాళ్ళు ఆడుతున్న కపట నాటకాల్ని పసిగా ప్రోత్సహిస్తున్న నిరంకుశ విమర్శకాగ్రేసర చక్రవర్తులు ఏ పరిషత్సభా సమావేశాలకీ పిలవరు. పిలవక పోయినప్పటికీ గూడా పెద్దగ త్రే వాడు దూకాడా, ఆనాటి పెక్కుడింకా యీ కుటిల గుణగణాలంకార దైత్య వల్లభుల మొహాలు కమిలి కుమిలిపోతై.

ఎందుకింత స్పర్ధా, ద్వేషా, పట్టి వళ్ళు పుళ్ళు పడేట్టు గిచ్చుకొని గాడిదలు ఒళ్ళు చెక్కుకొని బాధ పడుతున్నారో తలిచి కనుక్కో, నే దయారస ప్రాపము లింకా పుట్టలేదనుకుంటాను.

అసలు గాంధారిణి ఇవి ఘంటలు శ్రాసుక, ఎవి ఘంటలు క్లాసుకే అర్థంకాదు. ఎవరూ జ్ఞానానికి యధా ప్రాస పుస్తకం తెచ్చుకొంటారో వారు, జ్ఞాన సౌందర్య తేజస్సులో నా ధోరణి తెలుసుకుంటారు. బోసి నోటివాళ్ళు, చెరుకు గడల్ని తిడతారు. బోడి తలవాళ్ళు దువ్వెనల్ని తగలపెడతారు. అంచేత ఇటువంటి జాతివాళ్ళ మాట పెడచెవి పెట్టినప్పుడే నా మాట వినబడుతుంది. అంతే గాని, పళ్ళూడిపోయిన వాళ్ళ మధ్యా బట్టతలవాళ్ళ మధ్యా ఎంతెంత (Loud Speakers) లౌడ్ స్పీకర్స్ని పెట్టి నాచేత వాగించినప్పటికీ వినబడదు. పశువులు గాని, పక్షులుగాని, తమ గుంపులోకి క్రొత్త దాన్ని రానీయవు. వస్తే నిల్వనీయవు. వాళ్ళనీ - నన్నూ చూచినప్పుడు యీ గమ్మత్తు కనపడుతుంది. పూర్వ ప్రపంచానికి పహారాకాస్తున్న ఉప్పుడుపిండి పతాలాలకీ, తొట్టి స్నానాల మతాలకి నా మాట గిట్టదు.

ఇంకోమాట. పూర్వసువాసినులలో రెండు రకాలుగా చీలి. కనిపిస్తున్నట్లు ఒకే భాషా ప్రపంచంలో పుట్టిన ఈ సాహిత్య పరిషత్సభా సభ్యులలో రెండు రకాలుగా చీలి కనిపిస్తున్నారు. సాహిత్య పరిషత్సభ వాళ్ళొకరు-నవ్య సాహిత్య పరిషత్సభ వాళ్ళొకరు. ఒకరికి మడులెక్కువ - పోడలు తక్కువ. ఇంకొకరికి మడులు తక్కువ - పోడలెక్కువ, వీళ్ళంతా ఒక్కొక్క తిరణాలలో ప్రోగై పూర్వ భాషా దేవాలయాల చుట్టూ ప్రదక్షిణాలుచేసి ప్రాణాచారాలు పడుతుంటారు. ఎప్పుడైనా - నావంటివాడు వీరిద విరచుకొని పడేటప్పుడు వీళ్ళిద్దరూ చెట్టాపట్టాలు పట్టుకొని గుర్రుమంటారు. స్మృతి కలుపుతుంటారు. ఎన్నెన్నిచోట్ల వీళ్ళు బొల్లాలు పొట్టిగా చూపిస్తుంటే, ఎబ్బెబ్బే అవి బొల్లాలుకావు సర్కస్ ఫీట్సని యీ ఇద్దరూ ఏకగ్రీవముగా రోకంటి పాట పాడుతున్నారు. అట్లా కూడపలుక్కుంటేగాని యీ కష్టకాలంలోంచి గట్టెక్కపడరు.

అయితే, వీళ్ళ గోలానికి కవి బ్రహ్మగారైన తిక్కన సోమయాజిగారు కూడా యీ గందరగోళంలో

పడ్డారు. వారుమట్టుకు కవితా సస్యమ్మును గుర్తించారు గాని చిత్రించలేకపోయినారు. మామూలు విషయాల్ని కూడా వ్యర్థపద భూయిష్టమయిన సమాసాలలో ఇరికించి వృత్తాలలో నడిపించడం సాగించారు. వ్యాస మహా భారత భారాన్ని చాలా మోశారు. అసలు ఒకరి బరువు మోసేవాడి మొహంలో ఒకరి సొమ్ము ధరించేవాడి మొహంలో సంపూర్ణ వికాసం వుండదు. అయితే ఉత్తమ క్షాత్ర ధర్మాని పాలిస్తున్న ఫల్గునుడి ప్రతాపాన్ని, పరాక్రమాన్ని వర్ణిస్తూ చాలా నీరసం చేసారు. అరణ్యవాసం వచ్చి పడ్డనాడు, అర్జునుడు అడవులలో దెబ్బతిన్న పులిగా తిరిగాడు. గాని పాంచాలి పోయి అలోలక్ష్మణా అంటూ ఎప్పుడూ ఏడ్వ లేదు.

శా॥ సింగం బాకటితో గుహాంతరమునన్
చేడ్పాటుమైనుండి. మా
తంగస్ఫూర్జిత యూధ దర్శన స
ముద్యత్క్రోధమై వచ్చు నో
జం గాంతార నివాసఖిన్నమతి
నస్మత్సేనపై వీడె ఏ
చ్చెం గుంతీ సుత మధ్యముండు సమర
స్థేమాభిరామాకృతిన్॥—

(భారతంలోనిది)

ఇక్కడ తిక్కన గారు బోల్తాకొట్టారు. "కాంతార సివాస ఖిన్నమతినిస్య క్షేనపై" దూకాడన్నారు. అయితే ఆఖరికి ఆకలైన సింహానికూడా ఏనుగాలా పడివుండదు. వేటకు పోతుంది. ఏదంటప్పుడు మృగరాజైన సింహం ఆకలితో చేష్టాయుతో అన్ని ఫుడిగి గుహాలోబడి ఎట్లావుంటుంది ?

దేనికన్నా భయపడి ఎటూపోలేక పడివుందేమో నని తోస్తుంది. అట్లావున్న దానికి ఏనుగుల గుంపు ఎట్లా కనిపించి ఎగిరిపడుతుంది? ఉపమానం ఉదాహరణ సరియయిన తూకంలోనూ పాకంలోనూ పడలేదు. కనుకనే కవితా వస్తువు కాస్తగూడా కనిపించకుండా పోయింది. తిక్కన కవితాలేఖిని చాతుర్యం చూపించ వల్సిన ఘట్టం అయోమయంలో పడి మట్టమయి పోయింది.

ఇహ దాని పోకను నా కలం చూపిస్తున్నది. చూడండి. మొహాలు చిట్లించుకుంటుంటే బాగా కన పడదు. జాగా తెలియదు.

మ॥ మది వేధించు మహాప్రతాపమున
బ్రహ్మాండంబు ఖండించి, దు
ర్మద వారాధర గర్వ విస్ఫురణ
శౌర్యస్ఫూర్తి గర్జించి, యీ
వదరంగంబున సైన్యరాజి వణకించన్
వచ్చె. సామ్రాజ్య ది
వ్య దళాశ్వాసముపోయి, కాలపురు
షుం డైదె వీఁడు నేఁడేమిటో!

(మనోహరం లోనిది)

అయితే ఇట్లా పెద్దవాళ్ళను పట్టుకొని తప్పులు పట్టటం, భావ్యంగాదని నాకు నీతులు చెబుతున్నారు. అట్లయితే వీళ్ళేమో పెద్దవాళ్ళు వ్రాసిన భారతాల్ని రామాయణాల్ని ప్రజల చేతుల్లోంచి లాగేసి వాళ్ళచేత తయారుగాబడిన భారతాల్ని రామాయణాల్ని బలవంతంగా తెచ్చి పడేయటం ధర్మమేనన్నమాట. నేనేమో పెద్దవాళ్ళ దోషాల్ని దులపటం కనబడుతున్నదిగాని అసలు వాళ్ళేమో పెద్దవాళ్ళని ఎంత చిన్న చూపు చూస్తున్నదీ ప్రజకు తెలియటంలేదు. పూర్వకాల భారత, భాగవత రామాయణాలు కమ్మని

పత్రికలలో వుంటే మధ్య మళ్ళీ వాటినే పిచ్చా వ్రాయటంలో వున్న గొప్పతనమేమిటో నాకు తెలిసినట్లు ప్రజకు ఇంకా తెలియలేదు. పోని వాళ్ళంతకంటే గొప్పగా పెర్పించి చెప్పింది ఏమున్నది చెప్పండి? చాటు మాటున దాగడంలోకంటె ముందుకొచ్చి కవ్వించడంలో అతి మనోహరమైన ధర్మముంది. ధైర్య సాహసములుంటే ముందు కాగితంమీద కలంపెట్టి తరువాత బరిమీద కొచ్చి కూతపెట్టండి. సత్తా తెలుస్తుంది. నా విశ్వజన సహోదరులంతా సమన్వయ జ్ఞాన సౌందర్య పుష్టితో విచక్షణాదృష్టి తెచ్చుకొని నన్ను కనిపెట్టండి.

సోపానం 13 (రవీంద్రనాథ టాగూరు)

సుకుమార సాహిత్యానికి వొడిపట్టింది లోకం. ఇది రవీంద్రుడు కనిపెట్టి మనోహర భావావనాల్లో చక్కచక్కని లలిత పదావేరి తొట్ట కత్తుకొన్నాడు కేకపెట్టాడు. నలువైపుల నాగరికుల్లా తొట్టదింపి చూచారు. మేలిసరుకు తళుకులూ, మెఱుగులూ కళ్లు కుట్టించినై. ఇహ వెట్టిలోకం ఎగబడి కేకలాతుంది.

పూర్వకాల వేదశాస్త్ర పురాణార్థాన్నీ, తన సుందర సుకుమార సాహిత్య సౌందర్యవీధుల్లో కులికించి బాగా చెలామణీచేసుకొన్నాడు రవీంద్రుడు. అంటే పరాధీనుడైన సహజ సౌందర్య ప్రకృతికానుపు లన్నింటికీ ఉలిపిరి కాగితాలు చుట్టి, చక్కని స్టాంపు తో మార్కెట్టుకి తీసుకొచ్చాడన్నమాట. దీనికి మార్కెట్టంతా విజృగబడింది. అంతేతప్ప అద్వితీయంగా, అపూర్వంగా ఏ పుస్తకంలో కవితా వస్తువును జూపించి విప్లవాన్ని లేపి, వినూత్న జగత్తును రవీంద్రుడు సృష్టించాడో చెప్పండి? అసమాన సమన్వయ జ్ఞాన సౌందర్య దృష్టితో ద్రష్టకావాలి కవి.

అయితే రవీంద్రుడికి నోబెల్ ప్రైజు ప్రపంచం ఎందుకిప్పించిందని బోకరిస్తారేమో? లోకానికి వేదాంత పిచ్చ బాగాపట్టింది. ఇది రవీంద్రుడు బాగా తెల్సుకొని, సమస్త వేదాంతాల ఉచ్ఛిష్టాన్ని పిండి గీతాంజలిలో పోశాడు. ఈ గీతాంజలిలో వెర్రి వేదాంతుల రుచులన్నీ ఉండబట్టి నోబెల్ ప్రైజు వచ్చింది.

మన మహారాజశ్రీ చెప్పినట్లు సమస్త మానవ లోకానికి ప్రభవిసుండగా మహారాజరికం, మహారాజు

జీవనం సమానంగా కావాలిగాని వెఱ్ఱివేదాంతుల మెట్ట వేదాంతాలు బ్రహ్మశ్రీలు అక్ఖర్లేదు. ఈ వెఱ్ఱివేదాంతుల గీతాంజలి ధోరణి, సాటి మానవులమీద సవారీతీస్తున్న ధనికవర్గానికి సౌఖ్యమార్గం చూపిస్తుంది. అటువంటి ధనికవర్గమంతా మెచ్చుకొని రవీంద్రుడుకి నోబెల్ ప్రైజు ఇప్పించింది. అయితే రవీంద్రుడు రచించిన ఏ పుస్తకం, ఏ సూత్రం, ప్రపంచ ప్రజావిప్లవం తెచ్చి లోక కళ్యాణంకోసం నవరత్న తోరణాలు కట్టిందో చెప్పాలి? ఈ నిమిషంవఱకూ ఆ లెక్క ఎవ్వరూ చేయలేదు.

కోడికూత విని ప్రభాతలక్ష్మి వచ్చినట్లు, కోకిల కూత విని వసంతలక్ష్మి వచ్చినట్లు, రవీంద్రుని కూత విని ప్రపంచభవనాని కేమి వచ్చిపడ్డదో చెప్పండి? ఇహా గీతాంజలి వొక్కటి చూపిస్తారు.

అయితే, గీతలో ప్రభుత్వంవుంది. గీతాంజలిలో దాసత్వం వుంది. గీతలో వున్న ఫోర్సు అంజలిలో లేదు. ఈ నవయుగ ప్రజాశక్తికి కావల్సింది ప్రభుత్వం గాని దాసత్వంకాదు. అద్వైత సిద్ధాంతాన్ని ప్రసిద్ధిగా ప్రశంసించి విశ్వసించే వాఁడెవడూ గీతాంజల్ని మెచ్చు

కోడు. ప్రతివాడికీ, గీతని నేనే చెప్పాతోన్నానన్న విశ్వాసం వుండాలి. అది అద్వైతమౌతుంది. ఎవడో కానరానివాడు గీత చెప్పాడన్న విశ్వాసం ద్వైత మౌతుంది. దాని కిహా రవీంద్రుడి వూదిరి దోసిలిపడితే విశిష్టాద్వైత మౌతుంది.

అసలు, ఈ ఆధునికయుగంలో కావల్సినవి పాడు వేదాంతాలు కావు. శ్రుతి కల్పుకోవటాలు కావాలి. ఇది చాలా అసాధ్యమైన పని. హిందూ ముసల్మాన్ సోదరులు శ్రుతి కల్పుకోనే టట్లుగా రవీంద్రుడి కలం చేయలేకపోయింది. కాని మన తెలుఁగు దేశపు పల్లె దిక్కుల్లోనే హిందూ ముసల్మాన్ సోదరులు శ్రుతి కలిపి బంధురికపు బాణీలో తిరుగు తున్నారు. ఈగొప్పతనం మన తెలుఁగుకలం తెచ్చిందని విశ్వసించాలి.

ఒకే గొంతులో ఎన్ని శ్రుతులున్నయ్యో, ఎన్ని రాగా లేస్తున్నయ్యో అట్లాగే, వొక మహాకవి గొంతులో విశ్వజను లందరి శ్రుతులు వుంటై. అంచేత మహాకవియైనవాడు విశ్వకల్యాణంకోసం, విశ్వజను

లందరి ప్రతికల్పటానికి, తగ్గ నాటకాలు, నవలలు వ్రాయాలి. అటువంటి గానాలాపన, యే మహాకవి యైనా చేస్తే ప్రపంచ శాంతి కనపడుతుంది.

రవీంద్రుడి హయాములో ఈ అవకాశం ఎందుకు వృధాగా పోయిందో గ్రహించండి. నాటకాలు నవలలు బోలెడు వ్రాసిన రవీంద్రుడి తపస్సు ఎందుకు ఫలించ లేదో వూహించండి.

అసలు రవీంద్రుడి సత్తాంతా అరణ్యాల్లోంచి పర్వత శ్రేణుల్లోంచి, నదీనదాల్లోంచి, నీలిమేఘాల్లోంచి, సపుష్పల పుష్పాల్లోంచి దిగి, వేదాంత సాహిత్యాన్ని ఇటువంటి ప్రకృతి సౌందర్యంలో పొదిగి మనోహర వేదాంత సాహిత్య చక్రవర్తిని చేసింది. సాహిత్యాన్ని నూంచి కవిత్వంగా భావించి భ్రమించియున్న లోకానికి రవీంద్రుడు కవీంద్రుడేమో గాని నా ముందు కాడు.

ఈయుగానికి కావల్సింది నాటకము, నటుడు. నాటకాన్ని రచించి నటులను కదిలించిన కవిశేఖరుడు లేడు. రవీంద్రుడు కాడు. సాహసించి ఇంతిమాట అన్నానని సున్నాలో తిరిగి గ్రుమ్మటిమితే యేం తెలుస్తుంది? అంత

మహాకవే వుంటే, దేశదేశాల నటుల్ని కదిలించడు. అది యిల్లే. ధారబ్బంతులు పెట్టుకొని సంగారకాల అల్లికలూ అల్లుకున్న అడపల్లవలె, బహుభాషా సామగ్రి పెట్టుకొని పనికరాని పట్టకథల్ని, మిట్ట వేదాంతాల్ని అందచందాలుగా అల్లి రవీంద్రుడు మెల్లగా కాలాన్ని నెట్టుకుపోయాడు. ఇంతకూ ఇతని శ్రమ నేడేమైనా వుపకరించేది వుందా?

ఇది తెలియకుండా ఎక్కడో రవీంద్రుడికే బ్రహ్మరథం బట్టారని, ఇహ వూరూరా వెలిసిన ఐక్యాల బత్తులంతా బోయీలుగా తయారై వూరేగించారు. రవీంద్రుడి జ్ఞానధారాస్రవంతి, పచ్చి తరిణాలగుండా పుక పనికివచ్చింది గాని దేశారాధకులైన కవుల్లో తెములక పనికరాలేదు.

ఎప్పుడూ మహాకవిచక్రవర్తి యుగాన్ని - జగాన్ని కళ్ళల్లో పెట్టుకొని, దివినాల కలల్లో ముద్దు పెట్టుకొని సమ స్తమైన ఐశ్వర్యాలు, అలంకారాలు ఇచ్చి శుభసుందర సుమనోభిరామ సీమల్లో త్రిప్పాలి. భావి కాల భాగ్యోదయం చూపాలి.

అంతేగాని రవీంద్రుని కవిచక్రవర్తి అంటే నా కలం ఒప్పుకోదు. దాదాపు భవభూతి తెగలోవాడు రవీంద్రుడు. ఆంగ్లభాషాలలోను చక్రవర్తినాన్ని, ఒయ్యారాన్ని ముద్దుమూటలు గట్టించబట్టి ఖండఖండాంతరాలలో రవీంద్రుడి కీర్తిపతాకం లేచింది. ధనికవర్గ సాహిత్యంతో ధప్పళాలు సంపాదించాడు గాని ప్రజా సాహిత్యంతో విప్లవాలు లేపలేక పోయినాడు.

సోపానం 14 (భక్తిరసంలో కవితావస్తువు)

కవిత్వానికీ, సాహిత్యానికీ బాంధవ్యం ఉన్నదని ఎంత దగా చేస్తున్నారో చూడండి కాస్త. సూర్యుడికి చంద్రుడికీ ఎంత చుట్టరికం వున్నప్పటికీ, చంద్రుని కీర్తిని సూర్యుడు అపహరించటం లేదు. సూర్యుని కీర్తిని చంద్రుడు అపహరించటం లేదు. ఎవరి కీర్తికి వారు సంతృప్తిపడే కాలాన్ని గడుపుకొంటున్నారు. అట్లాకాకుండా ఇప్పుడు సాహిత్య సార్వభౌములంతా తమకున్న కీర్తికి సంతృప్తిపడక, నిరంకుశ కవితా సామ్రాట్టు కీర్తిగ్గూడా పట్టుకు పాకులాడుతున్నారు. ఈ

మోసాన్ని తెలుసుకోకుండా వుంటేమట్టుకు, సాహిత్య మేదో, కవిత్వ మేదో యీనాటికి తేలదు.

అయితే! మహాజనులారా! మీ చూపులోబడ్డ సాహిత్యం యేంపని చేస్తున్నదో, కవిత్వం యేంపని చేస్తున్నదో మీలో యెవరన్నా కనిపెట్టినట్టుంటే కవిత్వ మేదో సాహిత్య మేదో తేలేది. సుకుమార జీవితాన్ని చిచ్చికొట్టి జోలపాడి చక్కగా నిద్ర పుచ్చుతుంది సాహిత్యం. సుకుమార ధనిక లోకానికి నిద్రపట్టకుండా చేస్తుంది కవిత్వం. మన జగత్తులో ఈ నిమిషంవరకు కనిపిస్తున్న పుస్తకాలు సుకుమార శ్రీమంతుల్ని మోసు కొని బుజగించి వాళ్ళకోసం నానాపాట్లు పడుతున్నై. మొక్కుబళ్ళు మొక్కుతున్నై.

ఏ పుస్తకాన్ని చూచినా మహారాజ జీవితాలు, మహా ధనికవర్గ జీవితాలు శ్లాఘింపబడుతూ కనబడు తున్నైగాని, కష్టజీవాల జీవితాలకోసం గోల పెట్టినట్లు ఎక్కడా కనపడదు. ఏ గ్రంథంలో చూచినా నాయకీ నాయకులుగా శ్రీమంత సుకుమారవంశాల్లోవాళ్లే కని పిస్తారుగాని, యెండ కెండి, వానకి తడిసి, చలికి చిల్లులు

పడి, పెద్దలకి జడిసి, యెముకలు పగలుగొట్టుకొని యీ సమస్త జగత్తును మోస్తున్న కష్టజీవాలు మాత్రం కనిపించడం లేదు.

ఇంతకూ నావాదం జన్నాగారి పాకీస్థానం వాదం మాదిరి కవితా సంస్థానంగూడా విడదీయాలంటుంది. ఆ జిన్నాగారి వాదం, యీ చిన్నాగారి వాదం ఫలించే వరకూ శాంతిసౌఖ్యాలుండవు. భక్తిరసాన్ని కవితావస్తువుతో యెట్లా చూపిస్తున్నానో నా కిరణాల్లో చూడండి.

వనవాసంబును జేసిరమ్మని మహా
బ్రహ్మాండ సామ్రాజ్య శా
సన సింహాసనలక్ష్మి యిచ్చిన యథాజ్ఞా
వేదక్కాలించి వ
చ్చిన బృందారక చక్రవర్తివిర :
త్వచ్ఛృంగార శాఖా రమా
మణి పీఠము నిల్వనిమ్మ : రఘు
రామా భక్త కల్పద్రుమా॥—
(భగవన్మత భాష్యం లోది)

దీనిలో కవితావస్తు వుంది. అయితే ఎటువంటి కళాకాంతులతో వుందో దీన్ని కవ్వించి విమర్శించగల

మగవాళ్లు బయట పడితే తేల్తుంది. సత్తా ఉన్న వాడెవడో వచ్చి చూడండి. ఇహ కవితావస్తువు లేకపోయినా సిగర్థక పద గాంభీర్యంతో సాహిత్యాన్ని యిల్లా నడిపించి యిది నిఖార్సైన కవిత్వం అని కనకాభిషేకాలు జరిపించుకొంటున్నారు. దాని తరహా కూడా యిదిగో! ఇది మచ్చుకి నేనే వ్రాసింది.

శ్రీరఘువంశ వీరకుల శేఖర!
దివ్యకృపా సుధాకరా!
చారు వినీలమేఘ సురచంద్ర
కళాకమనీయ సాంద్ర! నా
ఘోరములన్ని బాపి, కల కోరిక
లన్నియు లేపి, నీ సదా
చారు సువర్ణపద్మ పద సన్నిధిఁ
జేర్చవె! నామ పెన్నిధీ!

ఇటువంటి ధోరణి దింపి దుంప తెంపుతున్నారు! సువర్ణఘంటా కంకణ ధారణ చేస్తున్నారు. ఇహ ఈ రెండు పద్యాలు పుక్కిట బట్టించి భక్తిసుధారసం దేనిలోనుంచి వస్తుందో మీరే కనిపెట్టండి. నిలబెట్టండి, గిల కొట్టండి.

నా నిరంకుశ కవితాలేఖనికి దాక్షిణ్యంభావన పట్టడం పనికిరాదు. గోదాలో దిగి పంజాదెబ్బ చూపించి పందెం కొట్టడం బహు ఇష్టమైనపని. శ్రుతపాండిత్యం చూపిస్తున్న మొహాల్ని నేనెప్పుడూ లెక్కలో పెట్టుకోను. అడుగుతున్న ప్రశ్నని అర్థం చేసుకోన్న ప్రజ్ఞావంతుల్ని నేనెప్పుడూ తృణీకరించి తోసివేయను.

సాహిత్యమంటే కవిత్వం, కవిత్వమంటే సాహిత్యం. ఈ రెండిటికీ యేమీ తేడా లేదంటున్న వాళ్ళ చెవిదగ్గఱ యెంత యేడ్చి మొత్తుకొన్నా ప్రయోజనం లేదు. పాషాణం బాగా కూరుకొంటున్న ముక్కులకి ప్రతిదీ పాషాణంకంపే కొడుతున్నందువల్ల విచక్షణావాసన లేకుండా పోయినట్లు ఎప్పుడూ సాహిత్యంలోబడి కొట్టుకుంటున్న వాళ్ళకి విచక్షణాశక్తిపోయి, కవితావస్తువును గుర్తించడం కష్టమైంది. చాటుమాటున సణాగీ, గొణాగీ సకిలిస్తున్న మొహం ఎదుటబడి యికిలిస్తుంటుంది. ఇటువంటి దృశ్యం నాకెంతో అసహ్యంవేస్తుంది. గుండె వుంటే గోదాలోకి దిగాలి; గుండెజారితే గోదావరిలోకి దిగాలి.

మనవాళ్ళు కవితావస్తువు గుర్తించినట్లయితే భక్తిరసం బహుభాగా పారేది. వట్టి జాబితాలు చూపిస్తున్నమూలాన లోకం కవితాకళ మఱచిపోయి, గానకళలో మురుగుతున్నది. ఇహ సంగీతం సాహిత్యం రెండూకలిపి రుబ్బి రుబ్బి ఇదిగో ఇదే కవిత్వం అని నమ్మకం పుట్టించారు. ఈ వెఱ్ఱినమ్మకాన్ని పోగొట్టడం కోసమే ఇంత పట్టుదల పట్టాను. కవితావస్తువుతో భక్తి రసాన్ని యెట్లాపిండాలో నా కిరణాల్లో చూడండి.

ఎంతో కాలమునుంచి తీయని కళా
హేలా ప్రవాహమ్మునై
ఇంతెత్తైన హిమాలయమ్ములను నే(
దే మాడ్కిగా లేపి. పై(
గాంతారమ్ముల కెక్కి చుండినవొ నీ
గాధల్ జగన్నాధ! ని
క్కంతన్ నా చెవికెక్క వేమిటొ:
నీరీక్షింతుణా పరీక్షించరా.

(భగవన్మత భాష్యంలోది)

కవితావస్తువుతో ఇట్లా భక్తిరసం దిగాలి. అంతే గాని చాదస్త ధోరణితో చాకలి పద్దులూ, కోమటి

పద్దులూ దింపితే కవితావస్తువు కాదు. భక్తిరసం రాదు. అసహనంతో మొహాం చిట్లించుకుంటే కనపడదు. నిజమైన అపేక్షతో నిరీక్షిస్తే యోచిస్తే కనపడుతుంది. వాడి చెవి వీడూ, వీడి చెవి వాడూ కొరుక్కుంటే యేడ్పుగొట్టుతనం తప్ప మరేం కనపడదు. సమాధానం యివ్వటానికి సత్తావుంటే పాడుబోకరింపులు బోకరించకుండా నా మాదిరి కలం కాగితంమీద బెట్టి మీ మొహాలు చూపెట్టండి. ఎంత అందంగావున్నయో చూస్తారు. ఇవా మీసాహిత్య ధోరణిగూడా చూపిస్తుంటేగాని, పస దెంటోవుందో తేలదు.

ఓ కమలామనోహర! మహోజ్జ్వల
దివ్యధరా పురందరా!
నీ కమనీయ దేహ రమణీయత
లెన్నగ నా తరంబ! న
న్నీ కలుషాగ్నినుంచి కరుణించి
తరించు వరమ్ము లీయవే
నీకు సహస్ర సంస్తుతులు నిత్యము
పేతు దయాపయోనిధీ

అయితే కవితావస్తువు పద్యంతోనే బిగించి చూపించక్కర లేదు. గద్యంతోకూడా చూపించవచ్చు.

గద్యపద్యాత్మకమైన నా నాటకాల్లో ఈ రెండువిధాల కవితావస్తువు చూపించాను. చక్కని విచక్షణగా చక్షువుతో చూడాలి. గుడ్డగూబ గోలతో తవడరాదు. నా కలానికి కులంతో నిమిత్తం లేదు. బలంతో నిమిత్తం వుంది. పేరుబడ్డ బలంగల వస్తాదులందర్నీ కదిలించాను. ఇంకా మారుమూలలను నాకు తెలియని విచక్షణాబల సామ్రాట్టులుంటే, వాళ్ళదగ్గఱికి మీరుపోయి నా మీదకితోలండి. సంతోషిస్తాను. తడాకా చూపిస్తాను.

ఇన్నివిధాలా ఇటూ జన్మ క్షౌరకళ్యాణమై పోవటానికి ఇంత చిత్రవిచిత్ర నాటక నాటకరంగంమీద మెంతో రాగసుధారసాన్ని కురిపించి మురిపించి పంపిస్తున్న యీ తెరచాటు సూత్రధారుణ్ణి గుఱించి కవితావస్తువుతో భక్తిరసాన్ని దింపి కులుకుతున్న నా కిరణాల్ని చూడండి.

ఎన్నో రోజులనుంచి పీవు పడు
పాట్లెన్నో విలోకించి యీ
మిన్నేరుల్ ప్రవహించు కారడవిలో
మెల్లంగ దాటించు వా(

డెన్నో దెబ్బల కింత చిక్కిననూ, నీ
వేమాత్ర మీనాఁడు నీ
సన్నాహంబులతోఁడ చిక్కవు గదా
స్వామీ! పరిసన్నుండపై
అడుగుల్ బొబ్బలు పొక్కినేమొ! పయ
నం బైనావు నా గోల కి
ప్పుడు; నీ కేమి యొసంగి తృప్తిఁ బఱతుఁగా?
ముందింక ఈ మొద్దు బా
రెడు చర్మం బొలిపించి జోడు కడు
కూర్మిఁగా నీవు కుట్టించుకో
పడియుందుఁగా విరతమ్ము నీచరణ
సేవాదీక్షతో రక్షకా.

(భగవన్మత భాష్యం లోనిది.)

కవితావస్తువుతో భక్తిరసం ఇట్లా వొలుకుతుంది. ఇటువంటి రసం వొలుకుతున్నప్పుడే ఱాలు కరిగేది. మోళ్ళు చివిర్చేది. ఇహ పద్యాలబత్తుల సాహిత్యధోరణికూడా చూపిస్తా.

గోపకులైక దివ్య నవ కోమల
మన్మథ చక్రవర్తి! సం
తాప కృపీటయోని మునిదారుణ
కారణ మధ్యవర్తి! వి

క్షేపములైన నీదు భుజకీర్తులతో
దయచేసి నా మన
స్తాపము దీర్పవే ప్రళయ సాగర
భీకర నన్ను గావవే.

దీనికి దేవుడు దిగిరావడ మెట్లావున్నా మేడ మిద్దెలమీదనుంచి ముక్కూ మొహం తెలియని మొనగాళ్ళంతా దిగివచ్చి కాళ్ళు కడుగుతున్నారు. కనకాభిషేకాలు చేస్తున్నారు. లోకాలు దోస్తున్నారు. ఇంత అమాయకత్వంలో బడి నన్ను నవ్విస్తున్నారు.

సోపానం 15 (కథలో కవితావస్తువు)

ఇది సినిమా శకం. తెల్లవారితే నిన్నటి సీనరీలన్నీ బూజుపడ్తై. కొత్తసీనరీలన్నీ మోజుపెడ్తై. ఇందువల్ల జగచ్ఛిల్పి ఱెప్పవాల్చటం లేదు. లెఖ్ఖలేని చిత్ర విచిత్ర కళాకాంతులతోనూ ప్రపంచాన్ని కులికిస్తున్నాడు.

ఇన్నిరకాల మార్పులతోనూ, కూర్పులతోనూ ఎన్నో కులుకుల్ని ఒలికిస్తున్న ఇంత విశాల విశ్వాన్ని చూచేవాని చూపుకి ఊహాపోహాలు పుట్టి, ఉత్సాహోద్రేకాల్లో నానా కథల్ని అల్లుతై.

ఇవి పెద్దపందిళ్ళగావున్న సంఘాలకి ప్రాకి కమ్మని పూలనీ, కాయల్నీ, చల్లని నీడల్నీ జాడల్నీ దింపుతై. ఇట్లా దిగిన సుకుమార సువర్ణ కుసుమ భావపరిమళాల కోసం, శుభమనోహర సుకుమార ప్రసన్న భావ ఫల రసాలకోసం పిల్లతెమ్మెరలూ గండుతుమ్మెదలూ షికార్లు కొడతై.

కొన్నిరకాల జీవితాలు కలిసి కథాకాపురాల్ని చేస్తై. ఈ కాపురాల్లో కలియక చెడినప్పుడు పరిత్య

లోకానికి సౌఖ్యం ఉండదు. కనుక పాఠక లోకాన్ని గందరగోళంలో బడనీయకుండా కథ నడవాలి; కాసులు పడాలి.

కథలు కేవలం నీతులకోసం జన్రిన జారి సుమతి శతకాల్లోనూ, వేమనశతకాల్లోనూ పడితే కథాశిల్పం చట్టుబండలౌతుంది. మనుస్మృతి పరాశరస్మృతులలో పడితే చాదస్తం సంపాదిస్తుంది.

అంచేత కథావాహినులు ఎత్తైన కొండలమీద నుంచి అడవుల్లోబడి, పీఠభూముల కెక్కి, నానారకాల పైరుల్ని పండిస్తూ పుణ్యతీర్థాలు కావాలి.

కాలచక్రాన్ని చూచుకోకుండా ధర్మచక్రాన్ని పట్టుకొంటే భీష్ముణ్ణి జయించలేరు.

★ ★ ★

శ్రీ యస్. దుర్గాప్రసాదరావుగారి కుమారుడైన

చి॥ నాగేశ్వరరావుని

చిన్ని శిష్యునిగా చేర్చుకొని

యిట్లా కవితావస్తువు వాడికి దిద్దపెట్టాను

కవితావస్తువు కావలసిన వారంతా

యీ చిన్నికూన దిద్దుకున్న వరవడి చూచి

దిద్దుకోవచ్చు.

దేవీ స్తవము

గీ॥ రతనముల కన్న కనకదుర్గమ్మతల్లి
నీదు పిల్లల గోలకే నిలువలేక
కొండ ఎక్కి కూర్చున్నచో క్షోణిపైన
యింక మమ్ము కాపాడు వారెవరు గలరె? 1

గీ॥ ప్రేమతో అంత కటికదరిద్రుని కిల
ప్రేయసిగ నున్నదానవు ప్రీతితోడ
ఇంత కటికదరిద్రుని కొందు కింక
కన్నతల్లివి కాకుంటి కనక దుర్గ॥ 2

గీ॥ అనయమింక నీవన్న గిట్టని సవతిని
నాథుని తలపై నెక్కించినావు గాని
నీ కయి కలవరించెడు నీ తనయుల
ముద్దు చేయకుంటివి మల్లెపువ్వుతల్లి॥ 3

గీ॥ నీవు మృగరాజు నెక్కి రాణించుచుండి
యింత పుత్రుని ఎలుక నెక్కించినావు
కన్న కొడుకునే యీ మూడ్కి కాంచుచున్న
యింక మమ్మెట్లు చూతువో యీశురాణి॥ 4

గీ॥ సకల భువనాలు ముద్దు పెట్టుకొనుచున్న
చిన్ని రతనాలు మరి నచ్చకున్న యింక
కుట్టెపురుగులు మెడచుట్టు పెట్టుకొనిన
చెవిటివాడు నీ కెట్లు నచ్చెనో మృడాని॥ 5

గీ॥ అంత శైలరాజ కుమారివైన నీవు
సకల సౌందర్య పుష్పడోలికలు వదలి
యింత బైరాగివెంటఁ బోయినపు డింక
ఎట్లు తృప్తి పడితు నిన్ను కోట్ల తల్లి॥ 6

గీ॥ వట్టి సిరుపేదవానిని చెట్టబట్టి
యింత తిండిపోతుల నెట్లు సంతసముగ
పెంచుకొనుచున్న దానవో పృథ్విపైన
చిత్రముగ నుండె నీదయ చిట్టితల్లి॥ 7

గీ॥ ఎట్టి కష్టము పడనట్టి పొట్టవాని
వట్టి తిండిపోతునిఁ జేసినట్టి నీవు
ఇంత కష్టము పడువాని కంత తిండి
ఇవ్వకుండెద వేమి మహేశు రాణి॥ 8

గీ॥ పట్టినకొలంది తిని పెద్ద పొట్ట పెంచి
యింక తినలేనివానికి యింక కూరి
యిట్లు కూడు గుడ్డయు లేక చెట్లక్రింద
మాడువారిని చూడవా నేడు తల్లి॥ 9

గీ॥ గంగ మ్రింగిన గాని మోక్షంబు లేదు
గంగ నీకు సవతి నీవు గంగ మ్రింగి
యింక మా కెట్లు పోతువో యింత గంగ
మేరు వెక్కిన చిన్ని బంగారు తల్లి॥ 10

గీ॥ ఎంతదయతోడ చనుదెంచి యీ జగాన
ఎన్ని చేలు పండించె నీ కన్నసవతి
సవతి గర్వమ్ము కుదిరించు సాకునైన
నన్ను కాపాడుకొనలేవ కన్నతల్లి॥ 11

గీ॥ ఎంతచక్కని చుక్కయై యింత సవతి
వెక్కిరించి నీపతినెత్తి కెక్కినదియొ
చూచుకొనలేని నీవు నే దాచు తప్పు
ఎట్లు కనిపెట్టెదవె అగచాట్ల తల్లి॥ 12

గీ॥ నీ సవతి నీవు కలవాని నెలవునుంచె
వచ్చినను నీ సవతిని నీ ప్రాణధనుడె
తల పయినఁ బెట్టుకొని నిన్ను తలచనపుడు
నే నెటుల గొల్వఁగల్గుదు నిన్ను జనని॥ 13

గీ॥ నీ సవతి పంటలన్ని పండించబట్టి
అన్నసత్రాలు పెట్టి మే మున్న చోట్ల
అన్నపూర్ణమ్మ వని కొనియాడబడితి
లేక యీ పేరెటుల వచ్చు నీకు తల్లి॥ 14

గీ॥ బుర్రగల కుమారుని దానవుల పయినను
బొర్రగల కొడుకుని కుడుముల పయినను
యుద్ధమున కంపి సప్పుడు యుర్వి నన్ను
వేటిపయికి పంపెదవు కవ్వించి తల్లి॥ 15

గీ॥ ధరణి చల్లని తండ్రి సదనమునందు
పుట్టి పెఱిగిన దానవు ముద్దు లిచ్చి
కాగుచిచ్చులు చిమ్ము ముక్కంటియింట
కాల మెట్లు గడుపుచుంటి కన్నతల్లి॥ 16

గీ॥ మీ రహస్యా లెవ్వరు వినలే రటంచు
పొంగుచుండిరి కాబోలు పుడమిపైన
అంత లోకోపకారు లైనట్టి వారు
నెత్తి కెక్క వినిరి గాదె నేడు జనని॥ 17

గీ॥ చాల ఎక్కువైనట్టి మీ గోలతోడ
ఘోరమైనట్టి మీ యింటి గోలతోడ
వేగలేక కాబోలు మా పితరుడట్లు
సాహసించి విషము మ్రింగె శైలతనయ॥ 18

సీ॥ రవ్వవలె నున్న నీ కాపురమ్ము నిట్లు
గంగపాలు సేయుట కింతగంగ నకట
నీ మగని తలపై కెక్కనిచ్చినావు
యింక నిన్నెట్లు రానిత్తు రిపుడు తల్లి॥ 19

సీ॥ చదువు చట్టుబండలు లేని చవట నిట్లు
వట్టి తిండిపోతుని జేసి పనుల నెల్ల
విఘ్నములు చేయు విద్య నేర్పితివి కావె
యింక, మా కేమి నేర్పుదు విల భవాని॥ 20

సీ॥ పంట దేశాల కిచ్చి సర్వంసహా పయి
గడ్డి మేసెడి పశువును గౌరవించు
తండ్రికంటెను, నిన్నెట్లు ప్రార్థనము సేతు
మృగములను బలిపించెడి నగల తల్లి॥ 21

దీన్ని దేనికిచ్చానంటే తెలివితేటల్లో దాక్కొన్న

అహంకారానికి

అహంకారపూజ

(పెద్దచేతులకు పిద్దపెట్టిన కవితావస్తువు)

ఓరి లంబోదరుని తండ్రి! ఓరి మొండి
గ్రుడ్లుతిని పండ్లు కొరికి రక్కుకొన్న కోరి!
మొండు కిట్లంటివనో పరీక్షించుకోర!
పరువు నీ కెంత యున్నదో బయటపడుర!

ఒంటరివంగి యెంతో చెమటోడ్చిన
కర్గని బండవంట అ
న్నింటికిం దోడుగా గొంజివి నిప్పులు
క్రక్కెడి యుక్కుబోతు ము
క్కంటివి యంట! యిట్లలవిగాని
నిన్నుం గని లెక్క సేయ కే
తుంటరి వైతిరా! ప్రళయ తోయధిలోం
బడద్రోతురా హరా!

ఎూకులు పెట్టి నిన్ను బడద్రోసిన
తోయధిమంచి లేపు సి
శోకము గాలకించెడి యశోనిధి
యెవ్వడు నేను చెక్కు? ని
వ్యాసుల మింక కర్మ పరిపాకము
గాని జె తీరుటెట్లు? రి
త్రాణకరుడైన దానిక భయావహుడై
ఉడియుండుగా శివా!

ఎట్టివో లోకువ సాలు నుత్తవ్వలు
తెల్చసి ఘోర వారిలో
గట్టిగ సద్యోరక్ మోడకు గట్టి
నినుక్ బడద్రోసినక్ జగా
జెట్టిగ నోడ్డు పట్టితివి చెట్టులు
గుట్టలు పట్టి, గుట్టుగా
పొట్టకు బొచ్చె పుచ్చుకొని ముక్కున
వేమిర తిక్కశంకరా!

అలమందాకిని మూపు కాళ్ళ ముది పగ్గై
మొత్తుకొన్నన్ మహా
బలవంతంబుగ నెత్తి కెత్తుకొని
యోవర్జంబులో బోతివో

జలగల్ చేపలు మొండ్రకాయలు కదా
 జన్మించె నద్దానికిన్
తెలిసెన్ నీ బల వీర్య సంపదలు
 ధాత్రిన్ రామలింగేశ్వరా!

రాలంకోరిగ జూచునేమి? జడ
 లట్టల్ గట్టె యూంపిల్ బలెన్
ప్రేలాడించెడి నీ మొగంబునకు
 దేవీమాధురీ ప్రేమ గీ
తాలాప మ్మవగాహ మ్మగునటే
 ఆ నెత్తిపై పిచ్చుకల్
సీలో గేసిం పచ్చి కెట్లు నగెనో
 లెక్కింపవా ధూర్జటీ!

పసుపాక్షున్నడు లేని ఆ బసవుం
 డేవాడన్ దట్టించెనో
వినుపీథిన్ బగిలించు రంకెలు వృథా
 వేయించి యీ బక్కచి
క్కిన వానిన్ బెదరించి అక్కతన
 కోర్కెల్ దీరకా వల్లకా
టిని బాలించుట కేగినావు గదరా
 గిరిన్ త్రిశూలాయుధా!

డొక్కశుద్ధి లేక ఒక్కమేమియురాక
వల్లకాటి బ్రతుకు తెల్లవార్చి
గోలచేసుకొనుచు కొలువి దయ్యాలతో
మిడిసిపడుదువేమి గడుసువాడ!

అలుకతో కంటికి నలుకలై కలుకబెట్టి
పోడు పెళ్లాలు కన్నీళ్లు తోడుచుండు
ఇంకొకరి మొగుడేల్ప నీ వెల్లు విందు
ఒట్టుబోకురా! నే, మొక్కు బడి సుపేశ!

కాళ్లు గడచిన యెద్దుక కాడికట్టి
మూడు మొన లున్న ములుకోల మూపు కత్తి
మన్నుగొని చల్లుకొని నాటుకొన్న నారవు
బిచ్చమెత్తుచున్న వేమి? వెఱ్ఱివాడ!

భువనము లన్ని కన్నములు పొడ్చి
కుదిల్చి తుటుక్కు చెక్కు చు
న్నవి నవరించు చిట్టెలుక నాటికి
లగాయతు నేటిదాక అ
త్యవసరమైన నీ కుడుములయ్యను
మోసి జగాన నీదు గా
రవమును నిల్పెరా! పురహరా! యెటు
వంటి కుమారుఁ డుండెరా!

సీవే రా... ంగను నాగినదా గాని
మూగి ఫల్గుణాలై
లక్ష్మణ ... దన్ను రాజు ...
... కైంబుగా నుంచేసి
... కోట్లు కోన సూరేషు ముంపిన్న
లాంగి యుత్నంచు ను
నాక్షేమా ఒక బ్రుష్టి గప్పయిన
గాంచక బుట్టగో జంగమా!

ఒక ప్రక్క నిసపోల్ గుటించి భగవుల్
హారత్రి నోరత్తి సి
యుక నేధించు, మణొక్క నైపు మెడలో
హారాలు నేరాలు ల
స్టిసు నైగా, గొని తేగ, నింకొక దరిక
కంగిరవం బెగ్గు మీా
దకి యూకంగ, విషము ప్రమింగితివి
కాదా! యేద్వాతే కీశ్వరా!

తొలకరి చేలలో మెఱుపుమక్కలక
చిందులు ద్రొక్కు పశుప
ల్లల నిక పొట్టబెట్టుకొని లావయి,
పుట్టెడు సౌఖ్యమున్న క
ల్మలు దొంసాని ముండ్ల పొదలోబడి
ఘోరవిషమ్ము గ్రక్కు క్రూ
చుం మహాప్రళయిగా మొదకుజుట్టితి
వేమిటి కాటికాపరీ!

ప్రోడలు నట్టి గోలపడి ఎముక
పుఱ్ఱెళ్ళను ముంచి, కొసలన్
గోనెములు గల కాపురము గుంపము
వేసి, విశాలవిశ్వ వి
శ్వస్య మహోత్సవము క్రమముగ గల్పెడి
వానిని సిగ్గులేక యే
మో! తలవిరాడ పెట్టుకొని మోసెద
వెందుకు తెల్లదేవరా!

రకరకమైన దుష్టాంత సిద్ధాంతాలు
డాబులు గంగిరెడ్లవా·
నికె నగిపోయినట్లు తెగవెటుగ
జూపుచు పుట్టుకొన్న బా
చ్చెకు తెలమోంచి చక్కనివి సిగ్గొలి
కించుచు లేచిపోయి, నీ
కేక తలవంపుదెచ్చెగదె! యేమిటి
విగతి? నాలోచనం!

ని వేమో లయకాలసముద్రంపు నీ
స్నేహోష్ణ లావంప నా
లో విశ్వవృద్ధమహాఘురీగగన
వేదరాణిని బట్టి మో
హావేశమ్మున పొంగిపోయెది యంత
హోరా సముద్రముందు, నీ
లావే పంల్లికిలించి తోకముడిచె
లాభంబు లేదో ప్రభూ!

కొరిడీకట్టెడి యల్కతో బిగిసి
దిక్కుల్ బ్రద్దలై ఘోర సా
గర ఘోషణ బడునట్లుగా కసరి
లోకాలన్ని కంపించు మా
దిరి గ్రక్కించి విషమ్ము నెల్ల,
భక్తిన్ కాళ్ళుపట్టించి, నీ
సిరి చుక్కానిది బోడిలింగముగ
జేసెన్ గాదె రాజేశ్వరా!

కూర్చుని లేవ లేని ధనికుండు
నఖుండని కొండ యెక్కి యో
దార్చి కుటుంబినీమణిని దారుణ
మైన క్షుధాగ్ని యేమి చ
ల్లార్చు కొనంగ లేక, తుద కందటి
కొంపలు మాయజేసి యి
ట్లార్చెడి చిచ్చుదయ్యపు ముఠాదొరవై
తివిరా మహేశ్వరా!

భోగము లేమి ముట్ట వని బూడిద
దట్టముగా సమస్త వాం
ఛా గృహరాజ దేహధన సౌఖ్యము
లేగనిమాడ్కి రుద్ది, బై
రాగిగఁ జేరి యెంత గిరిరాజ
కుమారిని లేవగొట్టి యీ
దాగుడుమూతనాటకము దాచ
దలంచి తపించితో మృడా!

నీరజతాద్రి నెల్ల కమనీయ
సుఖాలకు ఖర్చుపెట్టి, నా
నా రభసమ్ముగాఁగల వినాయకు
లందఱి లేవదీసి, యీ
కోరలు లేని దేశమును గొట్టు
కోనుం డని వల్లకాటిసం
సారము నిర్విచారముగ, సాకితివా
లయకాలపాలకా!

ఇదిరా? నీ రసికత్వహార ! రస
రా జెవ్వండు నీ కళ్ళపో
నిఁ నీగుమ్మముఁ ద్రొక్కెడింక, మృదు
వాణీగానమాధుర్య ది
వ్యదశానంతదిగంతసౌఖ్యబహు
బ్రహ్మానందసౌందర్య పు
ష్టిది ముద్దాడెడి చక్కనయ్యని
కిలాడీ యెట్లు హింసించితో !

ఊయెల లూఁగుచుఁ దోడిమలూడని
కమ్మని పూలతోటలో
హాయిగ ప్రేమసౌరభ రహస్యము
లన్నియు విప్పుచున్న మా
కోయిలజంట నిఁక గని, రగుల్కొని
మండిన కంటిమంటచే
మాయము చేసిపోతివిర, మారణ
కారణ రాజశేఖరా !

ఈ హిమశైలపుత్రి, భువనైక
మనోజ్ఞ సువర్ణగాత్రియై
స్నేహలతాప్రఫుల్లసుమజీవ
పరీమళరాగమాధురీ
మోహము లేపి నీ సిరిని బూడిద
జేసియు, చిప్పయిచ్చి సం
దేహము బాపి పంపెనటె? దేవిడి
లేవిడి కాగ శంకరా!

తొలకరి కన్నెకై మెఱుపుదుస్తులతో
జనుదెంచి గొప్పలన్
వలచెడి మాస్వయంవరసభాస్థలి
పెల్లిడిభంగి యుక్తి భూ
తల నిక క్రుంగగా ప్రళయతాండవ
మెందుకుఁ జేయుచుంటి! వె
న్నెల రతనాల కోయదొర! నిన్నెవ
రైన పరాభవించిరా!

విఱిగి పడుచున్న కెఱటాలచఱపులు తిని
జడలు విఱబోసికొని కాలిజవకోలంది
రంగమున నెంత నటరాజభంగిమంబు
దివ్యముగ జూపినావురా తెల్లని దొర !

మూఱుగులుకట్టి దేవతల నోరులు
ఊరెడి కల్లుకుండ సం
బరముగ లేపి దాని రుచిఁట్టి
మఱెప్పుడు నిన్నుదక్క నె
వ్వారి శిరసావహించనని వంగి
సలాములుగొట్టి భక్తిత
త్పరతను నెత్తికెత్తి తఱితక్కలు
నాడవె లోకపాలకా !

★

సుందరీ ముద్రాక్షరశాల, బెజవాడ.